
# క్రైమ్ న్యూస్ (Crime News)

తెలుగు దినపత్రిక

గురువారం, నవంబర్ 28, 2024 | సంపుటి - 20 | సంచిక 60 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవు తున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టు కు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు.

2లో


## విలేకరులు కావలెను



అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

### మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే

**మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి**

**మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం**

**మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయ స్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకో వడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్ పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక

మిగతా 2లో

# గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం..

### అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి

### సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ

### అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్

### కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్వినివైష్ణవ్



న్యూఢిల్లీ : అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్‌అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నా రోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు. అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం

మిగతా 2లో

## నాది బీజేపీ డీఎన్ఏ..



**నాది బీజేపీ డీఎన్ఏ..**

**ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**

తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

హైదరాబాద్ : బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడు తున్నారని... తన డీఎన్ఏ

2లో

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

**నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?**

**కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత**



2లో



# చనిపోతేగానీ స్పందించరా

### పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్ : నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరపున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది.

2లో

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

### లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో

**వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు**

**నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట**

**డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం**

**సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు**

**ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్ : అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు. ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజక వర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే

2లో

తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మోదీ నిర్ణయమే ఫైనల్

### మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

### ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



ముంబై : మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, రాష్ట్రపు అపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తనకు ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి నిర్ణయమైనా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయమే తుది నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. బుధవారం థానేలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. "పోరాటం నా రక్తంలో ఉంది,"అని ఏక్‌నాథ్ చెప్పారు. మహాయుతి గెలుపు కోసం ఆయన పలు సంవత్సరాల పాటు కార్యకర్తగా పనిచేసినట్లు పేర్కొన్నారు. "నేను ఒక కార్యకర్తగా పని చేసి ఒక కార్యకర్తలా చెప్పులు అరిగేలా తిరిగానని పేర్కొన్నారు"అని తెలిపారు. పార్టీకి వచ్చిన విజయం గురించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు మహావికాస్

2లో

## ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

**సాహస జల క్రీడల కోసం అభివృద్ధికి అడుగులు**

**34 జలవనరుల్లో స్పీడ్, హౌస్‌బోట్లు ఏర్పాటుకు చర్యలు**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని నదుల బ్యాక్‌వాటర్లు, రిజర్వాయర్లు, చెరువులను సాహస జల క్రీడల కోసం ఆకర్షణీయమైన వేదికలుగా మారుస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది. ఈ లక్ష్యంతో, 34 జలవనరులను బోటు షికారు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో (పీపీపీ) ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. మొదటగా, హైదరాబాద్‌లోని

2లో

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

### మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

మిగతా 2లో

# ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

హైదరాబాద్ : ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సీరియల్ కిల్లర్ అరెస్టు

దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించి వరుస హత్యలు చేస్తున్న ఓ సీరియల్ కిల్లర్‌ను గుజరాత్‌లోని వల్సాద్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. వల్సాద్ ఎస్పీ డాక్టర్ కరణ్‌రాజ్ సింగ్ వాఘేలా నిందితుడి వివరాలను వెల్లడించారు. భోలో కరమ్‌వీర్ జాట్ అనే ఈ నిందితుడు హర్యానాకు చెందినవాడిగా గుర్తించారు. గతంలో రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో అనేక నేరాలకు పాల్పడ్డ అతను ఇటీవల రైల్వేలో సీరియల్ కిల్లర్‌గా మారాడు. 35 రోజుల వ్యవధిలో ఐదు రాష్ట్రాల్లో ఐదు హత్యలు చేసి పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్నాడు. కరమ్‌వీర్ సాధారణంగా రైళ్లలోని లాస్ట్ భోగీలో ఉండే వికలాంగుల కంపార్ట్‌మెంట్‌లో ఎక్కుతాడు. అక్కడ ప్రయాణికులపై అత్యాచారాలు, హత్యలు, దోపిడీలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు. గత ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ రైలులో వికలాంగుల పెట్టెలో ఒక మహిళ మృతదేహం కనబడింది. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. వల్సాద్ పోలీసులు అందించిన సమాచారంతో సికింద్రాబాద్ జీఆర్పీ అధికారులు నిందితుడి గురించి కీలక ఆధారాలను సేకరించారు. వల్సాద్ పోలీసులు అరెస్టు చేసిన కరమ్‌వీర్‌ను విచారించగా, సికింద్రాబాద్ హత్యను తానే చేసినట్టు ఒప్పుకున్నాడు. ఈ ఘటనలు దేశంలోని రైల్వే భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. సీరియల్ కిల్లర్ కేవలం 35 రోజుల్లో ఐదు హత్యలు చేయడం తీవ్ర ఆందోళన కలిగించింది.

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం..

నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదింస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

# మోదీ నిర్ణయమే ఫైనల్

అఘాడీ కూటమిని తిరస్కరించిన విషయం మీద శిందే వ్యాఖ్యానించారు. "మా దృష్టిలో ముఖ్యమంత్రి అంటే ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తి," అని ఆయన చెప్పారు. తాను ఎప్పటికీ అధికారికంగా ఒక ముఖ్యమంత్రిగా ప్రవర్తించలేదని, ఒక సాధారణ వ్యక్తిగా ప్రజల మధ్య తిరిగానని చెప్పారు. ఆయన ఒక రైతు కుటుంబం నుండి వచ్చారని, పేదల కష్టాలను బాగా అర్థం చేసుకునే వ్యక్తిగా ఉన్నారని వెల్లడించారు. "జీవితంలో ఎన్నో అడ్డంకులు చూశాను," అని ఆయన తెలిపారు. మహారాష్ట్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, బాల్ థాక్రే ఆశయాలను కొనసాగించగలిగే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు ప్రధాని మోదీ నుండి పూర్తిగా మద్దతు ఉందని అన్నారు."ప్రమోషన్ల కోసం అనవసరంగా వార్తల్లో ఉండాలని నాకు అభిరుచి లేదు," అని స్పష్టం చేశారు. తన సహచర మంత్రులతో కలిసి తాను 24/7 పనిచేశామని, ఇకపై ముఖ్యమంత్రిగా ఎవరు నియమించబడతారో బీజేపీ హైకమాండ్‌నే నిర్ణయించాల్సి ఉందని చెప్పారు."ముఖ్యమంత్రి పదవిపై మోదీ,అమిత్ షా వారు తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని, ఎవరైనా నిర్ణయం తీసుకున్నా, నేను అది అంగీకరించి, వారికోసం పనిచేస్తానని" అన్నారు.

# వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

## అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు

## స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్దతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.

# మణికొండలో అగ్నిప్రమాదం..

## గృహప్రవేశ దీపం కిందపడి ఫ్లాట్‌లో చెలరేగిన మంటలు!

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో వరుస అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం జీడిమెట్లలోని ఫ్యాబ్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం ధాటికి మంటలు ఆకాశానికి ఎగబాకాయి. వీటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఎట్టకేలకు అదే రోజు అర్ధరాత్రి సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఇంకా కళ్లముందు మెదులుతుండగానే మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో మరో అగ్నిప్రమాదం జరిగింది. మణికొండ, రామంతపూర్‌లోని ఈఐపీఎల్ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో మూడురోజుల క్రితం గృహప్రవేశం జరిగింది. సంతోష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశం వెలిగించి.. అంతా నిద్రపోయారు. అక్కడ వెలిగించిన దీపం బుధవారం తెల్లవారు జామున కిందపడింది. దీంతో మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన సంతోష్ కుటుంబం ఇంట్లో గ్యాస్ స్టౌవ్‌ను ఆఫ్ చేసి, వెంటనే కిందకు పరుగులు తీశారు. అపార్ట్‌మెంట్ వాసులు కూడా భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. మంటలు ధాటికి ఇంట్లో ఉన్న ఇంటీరియర్ డిజైనర్ పూర్తిగా కాలిపోయింది. గృహప్రవేశం చేసిన రెండు రోజులకే అగ్నిప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# చనిపోతే గానీ స్పందించరా

అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

# నాది బీజేపీ డీఎన్ఏ..

భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

# ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

హుస్సేన్‌సాగర్, సోమశిలలోని కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లలో సరికొత్త బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రదేశాల్లో టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత, ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. డిసెంబరు 4నుంచి స్పీడ్ బోట్లు, ఇతర సాహస జలక్రీడలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా జలపర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, పలు జిల్లాల్లో వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు టూరిజం సంస్థ జలవనరులను ఎంపిక చేసింది. హుస్సేన్‌సాగర్, సోమశిల, కరీంనగర్ లోయర్‌మానేరు డ్యాం, రామప్ప చెరువు, లకారం, మధిర చెరువులు, నాగార్జునసాగర్‌లో కృష్ణా నది (హౌస్‌బోట్), బుద్ధవనం వద్ద కృష్ణా నది (హౌస్‌బోట్), గోదావరిఖని వద్ద గోదావరి నది, మహబూబ్‌నగర్, సిద్దిపేట కోమటిచెరువు, భద్రకాళి చెరువు, కోటిపల్లి రిజర్వాయర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్, కడెం రిజర్వాయర్ వంటి వివిధ జలాశయాలను జాబితాలో చేర్చారు. ఈ ప్రదేశాల్లో స్పీడ్ బోట్లు, డీలక్స్ బోట్లు, హౌస్‌బోట్లు, అలాగే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందించే ప్రణాళికలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మధిర వద్ద జలక్రీడలతో పాటు కాటేజీలు, రెస్టారెంట్లు, పిల్లలు ఆడుకునే పరికరాల ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. సంగారెడ్డి జిల్లా సింగూరు రిజర్వాయర్‌లో 25-30 మంది ప్రయాణించేలా డీలక్స్ బోట్లు, కాటేజీలు, కెఫెటేరియా, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఖమ్మం జిల్లాలో జమలాపురం చెరువు వద్ద కూడా పర్యాటకుల సౌకర్యాల కోసం టెండర్లు పిలిచారు. 20, 40 సీట్లతో బోట్లు, కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ఏర్పాటు చేశారు.

# రామంతాపూర్‌లో పేలిన ఎలక్ట్రిక్ బైక్

## పక్కన ఉన్న మరో 8 బైక్ లు దగ్ధం..!

హైదరాబాద్ : హైదరాబాద్ రామంతాపూర్‌లో ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ బ్యాటరీ ఒక్కసారిగా పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఆ పక్కనే పార్కింగ్ లో ఉన్న మరో 8 బైక్ లకు మంటలు వ్యాపించాయి. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వివేక్ నగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించారు. అప్పటికే పూర్తిగా బైకులు దగ్ధమయ్యాయి. కేసు నమోదు చేసుకున్న ఉప్పల్ పోలీసులు%ో% అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇటీవలే జగిత్యాల జిల్లాలో కూడా ఎలక్ట్రిక్ బైక్ పేలింది. జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో బైక్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. ఈ ఘటన జరిగింది. ఛార్జింగ్ పెట్టిన కేవలం ఐదు నిమిషాలలోనే బైక్ పేలిపోయింది.

# పెద్ద కాల్వలలో నిరుద్యోగ విజయోత్సవ సభ ఏర్పాటు

- డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన
- గ్రూప్ 4తో పాటు వివిధ పరీక్షలు రిక్రూటైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత
- ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్- 27: ( ది క్రైమ్ న్యూస్ ):** డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభ పెద్ద కల్వలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, రేపు ఉదయం స్టేజ్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నుంచి బృందం వస్తుందని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవసభ జరగనుందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కాల్వలోనే ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసినట్లు అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మడక పాల కేంద్రం భవన ప్రారంభోత్సవం



**పెద్దపల్లి, నవంబర్ 27 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్ద బండపై నిర్మించిన నూతన పాలకేంద్రం భవనాన్ని గురువారం పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ డెయిరీ సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు మరియు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈ సమావేశానికి గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు మరియు గ్రామస్తులు అందరూ హాజరై విజయవంతం చేయాలని మడక పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుడిపాటి కేశవరెడ్డి మరియు రాపోలు బాపురావు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు గత కొన్ని సంవత్సరాలుగా తాము పొదుపు చేసుకున్న సుమారు 5 లక్షల రూపాయలు వినియోగించి స్వయంగా నిర్మించుకున్న ఈ భవనం గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుందన్నారు.

# భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

## - ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు




**కరీంనగర్ టౌన్,నవంబర్27(ది క్రైమ్ న్యూస్):** భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన కరీంనగర్‌లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ, మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు, కేంద్ర శిక్షిక లెక్కల రమ , తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యంలతో పాటు ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్, నవంబర్27(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల లో అలసత్వం ప్రదర్శిస్తూ , విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి

- కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి
- పెద్దపల్లి మండలంలో అప్పన్న పేట గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి, నవంబర్ 27 ( ది క్రైమ్ న్యూస్ ):** ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లోసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భూములివ్వం...

# తేల్చి చెప్పిన రైతులు

## - తాహసీల్దార్‌ను వెనుకకు పంపిన రైతులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 27:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో పట్టా భూములు ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. రైతుల భూములు సర్వే చేయడానికి బుధవారం రామగిరి మండల తాహసీల్దార్ బొర్కారి రామచందర్ రావు తన సిబ్బందితో రాగా రైతులు వెనుకకు పంపించారు. మేడిపల్లి శివారులో 178.22 ఎకరాల పట్టా/ అసైన్ ల్యాండ్ ను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కట్టబెట్టడానికి అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో రైతుల భూముల సర్వే నెంబర్ల వారీగా తీసుకుంటున్నట్టు గ్రామపంచాయతీ వద్ద బోర్డులో అంటించారు. దీంతో పాటు వాట్సప్ గ్రూపులలో వైరల్ చేశారు. ఈ విషయంపై రైతులందరూ సర్వేను అడ్డుకోవడానికి మేడిపల్లి శివారులో బైఠాయించారు. సర్వేకు తహసిల్దార్ రాగా ఆయనను అడ్డుకొని తాము భూములు ఇవ్వలేమని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో సుమారు 200 ఎకరాలు అప్పట్లో ప్రభుత్వం లాక్కుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేది ఏది లేక తహసీల్దార్ వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో

# న్యాయ విజ్ఞాన సదస్సు

- బాల్యవివాహాలపై అవగాహన
- సివిల్ సప్లై రూల్స్ చట్టాల ప్రాముఖ్యత



**లక్షెట్టిపేట నవంబర్ 27 ( క్రైమ్ న్యూస్ ):** పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ విద్యార్థులకు బాల్యవివాహాల గురించి, బాలిక విద్యా ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. బార్ కౌన్సిల్ అడ్వకేట్స్ లీగల్ లిటరసీ, సివిల్ సప్లై రూల్స్ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షరీఫ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గడిగొప్పుల కిరణ్ కుమార్, ఈ రాజేశ్వరరావు, సీనియర్ అడ్వకేట్ కారుకూరి సురేందర్,పద్మ, శ్రీధర్, బార్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ నేరెళ్ల రాజేష్, రెడ్డి మల్ల ప్రకాశం, శివశంకర్, రవికుమార్, గణేష్, గాండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## విశాఖ రైల్వే జోన్ వల్ల ఎన్ని ఉద్యోగాలు వస్తాయి?

విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లను ఆహ్వానించింది. అర్హత కలిగిన సంస్థలు డిసెంబర్ 27లోగా టెండర్లు దాఖలు చేయాలని ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు రెండేళ్లలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపింది. ఎన్నో ఏళ్లుగా విశాఖ రైల్వే జోన్ కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయి. ఇప్పుడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ల ఆహ్వానించడం వరకు ప్రక్రియ వచ్చింది. టెండర్ల ప్రక్రియ మొదలు కావడంతో ఇక రైల్వే జోన్ పనులు మొదలైనట్లేనా? రైల్వే జోన్ పనులు మొదలవ్వడమంటే పెద్ద పెద్ద కార్యాలయాలు కట్టి, ఆ తర్వాత పనులు ప్రారంభించడం కాదు. విశాఖలోని వాల్తేరు రైల్వే డివిజన్‌కు అనేక స్థలాలు, భవనాలు ఉన్నాయి. వాటిలో మొదలు పెట్టినా చాలు. ఏదీ ఏమైనా దక్షిణ కోస్తా రైల్వే పనులకు టెండర్లను పిలిచే వరకు ప్రస్తుతం అడుగు పడింది కాబట్టి, అనుకున్న సమయానికి పనులు పూర్తయ్యేటట్లు చూస్తే చాలు. కార్యాలయాల నిర్మాణానికి రెండేళ్ల గడువు విధించింది రైల్వేశాఖ. కానీ ఆ తర్వాత కూడా 'అనివార్య కారణాల వలన' అంటూ పనులు నిలిపివేయడం, కాలపరిమితి పెంచడం లాంటివి చేయొచ్చు. ఇలాంటివి జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే ప్రజలు విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నమ్ముతారు. ప్రస్తుతం టెండర్లను ఆహ్వానించి దక్షిన కోస్తా రైల్వే జోన్ కార్యాలయాలను రూ. 149.16 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. గతంలో రైల్వేశాఖకు ఏపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవలోని 52 ఎకరాల స్థలంలోనే ఈ నిర్మాణాలు జరగనున్నాయి. రిజర్వాయర్ పక్కనే ఉండటంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని గతంలో రైల్వేశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అయితే అటువంటి ఇబ్బందేమీరాదని రాష్ట్రప్రభుత్వం స్పష్టతనివ్వడంతో ఇప్పుడు ఆ భూములను ఖరారు చేసింది. మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం జరగనుంది. ఇందులో రెండు సెల్లార్ పార్కింగ్ ఎ-లోర్లు ఉంటాయి. దక్షిణ కోస్తా జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయం, ఇతర ఉన్నతాధికారుల ఆఫీసులు ఉంటాయి. జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఒక జనరల్ మేనేజర్, ఆయన సపోర్టింగ్ స్టాఫ్ కొన్ని కార్యాలయాలు ఉంటే చాలు. మొత్తంగా దీనికి 2 వేల మంది ఉద్యోగులు అవసరమవుతారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే నాటికి వారి సంఖ్య క్రమంగా 3 వేలకు చేరుతుంది. ఇప్పటికే ఇక్కడ పని చేస్తున్న వారు కొందరు ఉన్నారు కాబట్టి, చాలా తక్కువ మంది ఉద్యోగులు కొత్తగా అవసరమవుతారు. వీరందరూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఆపరేటింగ్ డిపార్ట్‌మెంట్, కంట్రోల్ రూం, అడిటోరియం, మెకానికల్.. ఇలా మొత్తం 18 రకాల విభాగాలు, దానికి సంబంధించిన అనుబంధ కార్యాలయాలలో పని చేస్తుంటారు. మొత్తానికి త్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇప్పటికైనా సాకారమవటం హర్షనీయం. దానీ కేసుపై ఏపీలో ఎందుకింత నిశ్శబ్దం గన్ హయాంలో చాయ్, సమోసాల కోసం పెట్టిన ఖర్చు మీదే నానా రచ్చ చేస్తున్న తెలుగుదేశం నేతలు, అదానీ - జగన్ వివాదంలో ఎందుకు సైలెంట్ గా ఉన్నారనేది ఆసక్తిని రేపుతోంది. అసెంబ్లీలో మొక్కుబడిగా అది కూడా అదానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు చేసిన ప్రకటన తప్ప తెలుగుదేశం నేతల నుంచి సౌండ్ లేదు. దేశంలోనే ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో కేసు నమోదైంది. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చేందుకు వినియోగించారనేది ప్రధాన ఆరోపణ. ఆ లంచాల్లో 80 శాతానికి పైగా అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఇచ్చినట్టు కూడా అందులో పేర్కొన్నారు. నిర్దిష్టంగా చెప్పుకుంటే సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు దేశంలోని ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు 2,029 కోట్ల రూపాయలు లంచాలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లోని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని కీలక వ్యక్తికి ఒక్కరికే 1,750 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు అమెరికా ప్రాసిక్యూటర్ ఈ కేసుపత్రాల్లో పేర్కొన్నారు. చిన్న విషయాలకే అగ్గి బుగ్గి అన్నట్టుండే ఆంధ్ర రాజకీయాల్లో ఎంత వివాదం రేగాలి? ఎంత చర్చ రచ్చ ఉంటుందనుకోవాలి? కానీ అటువంటిదేమీ లేదు. తప్పదన్నట్టు అసెంబ్లీలో ముక్తసరిగా మాట్లాడి ముగించిన చంద్రబాబు రెస్పాన్స్ తప్ప, రాష్ట్ర అసెంబ్లీలో ఒక్క సీటు కూడా లేని కాంగ్రెస్ స్పందన తప్ప ముఖ్యమైన పార్టీల నుంచి అంతులేని సైలెన్స్. దానీ ఎపిసోడ్, అందులోనూ ఆంధ్రతో ఉన్న బంధం గురించి జాతీయ స్థాయి మీడియాలో చర్చ జరుగుతున్న వేళ అసెంబ్లీలో చంద్రబాబు క్లుప్తంగా స్పందించారు. జగన్ మీద ఎప్పుడూ మాట్లాడే ఆరోపణలకే పెద్దపీట వేసి అదానీ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీకి గౌతమ్ అదానీ అత్యంత దగ్గరి వ్యక్తి. ఇక ఎన్‌డీఏలోనూ చంద్రబాబు ఉన్నారు. నరేంద్ర మోడీతో ఆయన రాజకీయ సావాసం చేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోనూ టీడీపీ, బీజేపీలు భాగస్వాములు. ఇప్పుడు అదానీ మీద ఆరోపణలు చేస్తే నరేంద్ర మోదీ మీద మాట్లాడినట్లే అనుకోవచ్చు. అందువల్ల చంద్రబాబు నాయుడు అదానీ ఇష్యూ గురించి మాట్లాడేందుకు పెద్దగా ఇష్టపడటం లేదనిభావించాలి. చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటానికి మరొక కారణం కూడా ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమంపై దృష్టి పెడితే, ఇప్పుడు చంద్రబాబు పారిశ్రామిక రంగంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో చాలా చోట్ల అదానీ గ్రూప్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నుంచి ఈ విషయంపై తీవ్రంగా స్పందన ఆశించలేం. మొత్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి, అటు ప్రధాని నరేంద్ర మోదీకి ఇబ్బంది కలగకుండా ఉండటానికి చంద్రబాబు నాయుడు నామమాత్రంగా స్పందించారని అనుకోవచ్చు. ఏదేమైనా అదానీ ముడుపుల కేసు విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారు. ఆయన రాజకీయ ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 1,750 కోట్ల రూపాయలు అదానీ నుంచి డబ్బులు తీసుకుందని చంద్రబాబు నాయుడుకు వకాల్తా పుచ్చుకునే మీడియా సంస్థలు వార్తలు ప్రచురిస్తున్నాయి. కానీ చంద్రబాబు గట్టిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఎందుకంటే జగన్ గురించి మాట్లాడితే అదానీ గురించి మాట్లాడినట్టే.. అంటే అద్గి÷నైల్‌గా నరేంద్ర మోడీ గురించి మాట్లాడినట్టే. ఇది బాబుకు ఇరకాటమే. వాస్తవంగా చూస్తే చంద్రబాబు సీరియస్‌గానే స్పందించాలి. ఎందుకంటే ఆ ఆరోపణ చిన్నది కాదు. గత ప్రభుత్వంలోని కీలక అధికారి తీసుకున్నారన్నది నిజమే అయితే అది ప్రజల సొమ్ము.. ఈ విషయమై చంద్రబాబు కేసు కూడా పెట్టొచ్చు. కానీ అదానీకి దెబ్బ తగిలితే భారత ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగిలినట్లుగా భావిస్తున్న బీజేపీతో బాబు కలిసి ఉండటం వల్ల అదానీ వ్యవహారంలో ఆయన ఇరకాటంలో పడ్డారు. ఈ ఆరోపణల మీద వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎక్కడా నేరుగా స్పందించలేదు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజు ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. ఆదానీ ముడుపులు ఇచ్చినట్టు మీడియాల్లో వచ్చిన వాదనలు, వార్తలపై పార్టీ పరంగా వివరణ, ఖండన మాత్రం నాలుగురోజుల కిందటే వెలువడింది. ఆ తర్వాత మాజీ మంత్రి పేర్ని నాని మీడియా సమావేశం నిర్వహించి వివిధ మీడియాల్లో వస్తున్న కథనాలను, వార్తలను ఖండించారు.

# ప్రభుత్వాలపై ఎందుకింత వ్యతిరేకత!




ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్నికలు జరిగిన పది ప్రధాన దేశాల్లో ఓటర్ల ఆగ్రహమే ఫలితాల్లో కనిపించింది. అమెరికా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, అ÷-జ్గ÷ంటీనా, సోలమన్ ఐలాండ్స్, తైవాన్, ఇండోనేసియా... తో పాటు ఈ ఏడాది మరో 50కి పైగా దేశాల మధ్యా ఓ అరుదైన సారూప్యత ఏర్పడింది. అది, ఈసారి ఎన్నికలకు వెళ్లిన దేశాల్లో 80శాతం ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. ఈ ఏడాది 70కి పైగా దేశాలు ఎన్నికల పరీక్షకు నిలవడంతో 2024ను ప్రజాస్వామ్య సంవత్సరంగా అభివర్ణించారు. భారత్, అమెరికా, యూకే, యూరోపియన్ యూనియన్, జపాన్, రష్యాలాంటి అనేక చోట్ల ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. అంటే... ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది తమ మనసులో మాట వినిపించే సంవత్సరంలా నిలిచిందీ 2024. అయితే ఈ దేశాల్లోని మానవాళి మాత్రం తాము 'బతకలేకపోతున్నాం... పరిస్థితులను మార్చండి... పాలనను మెరుగు పర్చండి' అని నినదించింది. ఖండాలు, దేశాలు, పార్టీలు, నాయకులు, సంస్కృతులు వేరైనా అన్ని దేశాల్లోనూ ప్రజల రియాక్షన్ ఒక్కటే. అమెరికా నుంచి ఇండోనేసియా దాకా ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల తీర్పుల అంతరార్థం ఇదే! మరికొన్ని రోజుల్లో సంవత్సరం ముగుస్తున్న దశలో... అనేక దేశాల్లో ఎన్నికలు ముగిశాయి. వీటిలో కేవలం 20శాతం దేశాల్లో మాత్రమే పార్టీలు అధికారాన్ని నిలబెట్టుకున్నాయి. మిగిలిన అన్ని చోట్లా అధికారంలో ఉన్నవారికి ప్రజలు చుక్కలు చూపించారు. వ్యతిరేక ఓటుతో గ్దదె దించారు. యూకేలో దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీని ఇంటికి పంపించారు. న్యూజిలాండ్‌లో లేబర్ పార్టీ, జపాన్‌లో ఎల్‌డీపీ, దక్షిణాఫ్రికాలో ఏఎన్‌సీ, తాజాగా అమెరికాలో డెమోక్రాట్లను తిరస్కరించారు. దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా పార్టీ ఏఎన్‌సీ... తొలిసారి ఘోర పరాజయం పాలైంది. అమెరికాలో అధికారంలో ఉన్న పార్టీ వరసగా ఓడిపోవటం వందేళ్లలో ఇదే తొలిసారి. ఒబామా తర్వాత డెమోక్రాట్లు, ట్రంప్ తర్వాత రిపబ్లికన్లు, మళ్లీ ఇప్పుడు బైడెన్ తర్వాత డెమోక్రాట్లు ఓడిపోయారు. నాలుగేళ్ల కిందట వద్దనుకున్న, అనేక కేసులు ఎదుర్కొంటున్న డొనాల్డ్ ట్రంప్‌నే మళ్లీ అమెరికా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారంటే వారిలో ప్రస్తుత ప్రభుత్వ తీరుపై ఎంత వ్యతిరేకత గూడుకట్టుకుందో తెలిసిపోతోంది. సరిహద్దులను చెరిపేసుకొని ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న ఈ ట్రెండ్ చెబుతున్నదేంటి? భౌగోళిక రాజకీయాలు, యుద్ధాలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, వలసలు... అన్నీ కలిసి రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలు, అస్తవ్యస్త పరిస్థితులను సృష్టిస్తున్నాయి. అవి అన్ని దేశాల్లోనూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. మరోవైపు ఉద్యోగాలు ఊడుతుండటం, జీతాలు తగ్గుతుండటం... ప్రజలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఫలితమే ప్రభుత్వాలపై వ్యతిరేకత! ప్రపంచవ్యాప్త వ్యతిరేకత! మరి కొత్త నాయకత్వాలు ప్రజల తీర్పును ఎంతవరకు గౌరవిస్తాయనేది చూడాల్సివుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

### తిరుపతన్న బెయిల్ పిటిషన్ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ.. ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

# మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం

### బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



హైదరాబాద్ : మక్తల్‌లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనకు వెళ్తారనే అనుమానంతో బుధవారం తెల్లవారు జామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నేతలను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు నారాయణపేట పోలీసులు తరలించారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫాయిజన్‌తో విద్యార్థులు అవస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. వారిని పోలీసులు బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి.. ఠాణాకు తరలించారు. పోలీసుల అత్యుత్సాహంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌కు లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలి

### ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఢిల్లీ : తనను కస్టోడియల్ టార్చర్ చేసిన సీఐడీ మాజీ ఏఎస్పీ విజయ్ పాల్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్ పాల్‌ను అరెస్ట్ చేయడం చాలా సంతోషంగా అనిపించిందని రఘురామ తెలిపారు. రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ఎన్నో దందాలు చేశారని, నేడు ఆయన పాపం పండిందని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తనను టార్చర్ చేసిన కేసులో పోలీసులు ఎన్ని ప్రశ్నలు అడిగినా విజయ్ పాల్ తెలియదని క్రిమినల్లాగా సమాధానాలు చెప్తున్నారని ఆయన మండిపడ్డారు. కాగా, రఘురామ కేసులో నిన్న(మంగళవారం) ఒంగోలు పోలీసులు విజయ్ పాల్‌ను అరెస్టు చేశారు. కస్టోడియల్ టార్చర్‌లో అసలు కుట్రదారు ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ అని రఘురామ చెప్పారు. అందరూ కలిసి కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని శిక్షించడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైందని రఘురామ అన్నారు. ప్రధాన నిందితుడు పీవీ సునీల్ కుమార్.. తులసి వనంలో గంజాయి మొక్కలాంటి వ్యక్తని ఆయన ధ్వజమెత్తారు. పీవీ సునీల్ కుమార్‌కి లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలని రఘురామ కోరారు. అతను దేశం విడిచి పారిపోకుండా చూడాల్సిన బాధ్యత ఏపీ పోలీసులపై ఉందని అన్నారు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఓ ముఠా అని మండిపడ్డారు రఘురామ. తనను టార్చర్ చేసిన వారికి న్యాయస్థానంలో తప్పకుండా శిక్షపడుతుందనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ-5గా సూపరింటెండెంట్ ప్రభావతి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినట్లు రఘురామ చెప్పారు. ఆమె మెడికల్ రిపోర్ట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని ఆయన తెలిపారు. ఈ కేసులో అందరినీ శిక్షించడానికి ఎక్కువ సమయం పట్టదని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన చెప్పారు. అలాగే ఇవాళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని కలుస్తున్నట్లు చెప్పుకొచ్చారు. మరోవైపు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ సైతం కోరినట్లు రఘురామ తెలిపారు.

# పేదరికం అడ్డు కాదు!



ఆధ్యాత్మికం

'భక్తియోగో నిరుపద్రవః, భక్తియోగాన్ముక్తిః' అంటుంది త్రిపాద్విభూతి మహా నారాయణ ఉపనిషత్తు. అంటే 'భక్తి యోగం నిరపాయకరమైనది. దీనితో ముక్తి లభిస్తుంది' అని భావం. ఈ ఉపనిషత్ వాక్యానికి కింద పేర్కొన్న కథ భాష్యంగా కనిపిస్తుంది. పూర్వం కాంచీపురాన్ని చోళచక్రవర్తి పాలించేవాడు. ఆయన గొప్ప విష్ణుభక్తుడు. ఆర్భాటంగా ఖర్చుపెట్టి ఎన్నో యజ్ఞాలు చేసేవాడు. ఒకనాడు సువర్ణ పుష్పార్చన చేశాక గుడికి 'విష్ణుదాసు'డనే బ్రాహ్మణుడు వచ్చి, తులసి దళాలతో దేవుణ్ని పూజించాడు. ఇది రాజుకు నచ్చలేదు. ఇదేం పూజ అన్నాడు. బ్రాహ్మణుడూ కోపించి, 'నీకు భక్తి లేదు.' అన్నాడు. చోళరాజు వెటకారంగా 'నేనెన్ని క్రతువులు చేశానో తెలుసా! ఎవరు ముందు విష్ణు సాక్షాత్కారాన్ని పొందుతారో చూద్దాం' అనే ముద్గలుడనే ముని ఆధ్వర్యంలో గొప్ప విష్ణుయాగం సంకల్పించాడు. బ్రాహ్మణుడు దీక్షగా కార్తీక వ్రతం, షోడశోపచార పూజలు, కీర్తనలతో ఆరాధించసాగాడు. ఒకనాడు విష్ణుదాసుని ఆహారాన్ని ఒక దొంగ అపహరించాడు. వరుసగా వారం రోజులూ అలాగే జరిగింది. విష్ణుదాసునికి అన్నం లేదు. అయినా దైవారాధన మానలేదు. ఒకరోజు దొంగను కనిపెట్టాలని నక్కి కూర్చుంటే ఒక చండాలుడు వచ్చాడు. అస్థి పంజరం లాంటి శరీరం. ఆకలితో ఆరాటం. బ్రాహ్మణుడెంతో బాధపడ్డాడు. వాడు ఆహారాన్ని దొంగిలించుకొని పోతుంటే.. 'ఆగవయ్యా! కేవలం అన్నం ఎలా తింటావు? ఈ నెయ్యి కూడా కలుపుకొని ఆరగించు' అని దొంగ వెంటపట్టాడు విష్ణుదాసుడు. భయంతో వాడు పారిపోతూ ఒకచోట సొమ్మసిల్లి పడిపోయాడు. విష్ణుదాసుని సపర్యలతో తేరుకున్న చండాలుని స్థానంలో శ్రీహరి సాక్షాత్కరించాడు. బ్రాహ్మణుడు కన్నులారా దర్శించి 'నారాయణా! కరుణించావా స్వామీ! నేయి వేసుకుని కడుపారా భుజించు' అని అన్నం ముద్ద నివేదించాడు.

# ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి

- రైతులు లాభదాయక మిర్చి పంట వైపు దృష్టి సారించాలి
- 40 లక్షల రూపాయల పెట్టుబడితో మహిళా సంఘాల ద్వారా చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు
- ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ముత్తారంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం ప్రతినిధులతో ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ (ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం) వారి సహకారంతో ముత్తారంలో మహిళా సంఘాల ద్వారా 40 లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు ఎన్.ఐ.ఎఫ్.టి.ఎం సంస్థ నుండి అందజేస్తారని, మరో 20 లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ తో యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడెడు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులను కూడా లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మిర్చి పంట పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందని, మిర్చి యూనిట్ ఏర్పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు వారి నుంచి విడిచి పంట సాగుకు డైవర్ట్ అయ్యే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని , రైతులు పండించే పంటకు మంచి మార్కెట్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిర్దిష్టమైన మిర్చి రకం పంట సాగు వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ ,జిల్లా ఉద్యానవన శాఖా అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఏజిఎం నాబార్డ్ జయ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్.జి-త్రీ పర్సనల్ విభాగాధిపతి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 27:** మంచిర్యాల రీజియన్ నూతన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) గా పదవీ బాధ్యతలు స్వీకరించిన యం.డి.యూసుఫ్ చౌటుపల్లి ని బుధవారం రామగుండంలోని వారి కార్యాలయం నందు రామగుండం-త్రీ ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి శాలువాతో వారిని సన్మానించారు. అనంతరం రామగుండం-త్రీ ఏరియాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు సహకారం అందించాలని కోరారు. వారితోపాటు ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కొరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక సేవకుడిగా పనిచేస్తా..

- పట్టభద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్,నవంబర్27, (ది క్రైమ్ న్యూస్):** మార్నింగ్ వాకింగ్ లో భాగంగా ఆదిలాబాద్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో మైదానంలో పట్టభద్రులను కలసి సమస్యలను అడిగి తెలుసుకున్న పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. అనంతరం వివిధ గ్రామాల పర్యటించి అక్కడున్న పట్టభద్రులతో సమావేశమయ్యి ఓటు పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఆదిలాబాద్ చుట్టూ గిరిజనులు ఎక్కువగ ఉన్నందున గిరిజన యూనివర్సిటీ కి కృషి చేసి గిరిజనుల విద్యభివృదికి తొడ్పాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ వారి మద్దతు కోరడం వారికి వున్నా సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగారు. ప్రైవేట్ స్కూల్స్ కి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఏ చిన్న ఇష్యూ అయినా స్కూళ్లపై దాడులు చేస్తున్నారని తెలిపరు ఈ సమస్య పరిష్కారానికై ప్రైవేట్ పాఠశాలల సంరక్షణ చట్టం తీసుకువచ్చేలా కృషి చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయివేట్ స్కూల్స్ టీచర్స్ కు వర్తించేలా కృషి చేయాలని, యూనివర్సిటీ కోసం కృషి చేస్తానని అవసరమనుకుంటే ఆదిలాబాద్ టు హైదరాబాద్ పాదయాత్ర కూడా చేస్తానని హామీ ఇచ్చిన పట్టపద్రుల ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, దేవేంద్ర పటాస్కర్ హామీరుద్దీన్, ఆరె నవీన్, ఎండి ఆసిఫ్, ప్రమోద్ రెడ్డి, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు





# మాకు దారిస్తే మీకు దారిస్తాం... లేకుంటే మీరెట్ల పోతరో సూత్తం

- చీమలకుంట పల్లె బాధిత ఎస్సీ కుటుంబాలు



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంటపల్లికి చెందిన తండ్రి కుమారులైన గాజె రాములు, గాజె అజయ్ తమ కులస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్సి కుటుంబాలకు చెందిన భాదితులు రాములు, అజయ్ లు వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లకుండా దారిని మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.... గ్రామంలోని మాదిగోని కుంట వద్ద ఎస్సీలందరికి కలిపి 30ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అక్కడికి వెళ్లడానికి గాజే రాములు పొలం ఆనుకునే దారి ఉండడంతో ఈ దారి నా పట్టాలో ఉందంటూ రాములు,అజేయ్ ఇద్దరు ఎస్సిలను వెళ్లనివ్వకుండా దారిని మూసి ఇబ్బందులకు గురి చేస్తూ చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్ఓ, స్థానిక ఎస్సైలకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోగా తండ్రి కుమారులు తమపైనే కేసులు పెట్టి నోటీసులతో కోర్టు చుట్టూ తిప్పడంతో విసిగిపోయిన ఎస్సీలు రాములు,అజయ్‌లు తమ వ్యవసాయ పొలానికి వెళ్ళకుండా ఎస్సీల పొలాలను ఆనుకుని ఉన్న దారిని మూసివేసి నిరసన తెలుపుతూ మా పోలలకు దారి ఇస్తే మీ పోలానికి దారి ఇస్తాం లేకుంటే మీరెట్ల పోతరో సూత్తం అంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ప్రభుత్వఅధికారులు,రాజకీయనాయకులుతక్షణమే స్పందించి దారిసమస్యను పరిష్కరించాలని బాధితులు కోరారు.ఈ నిరసనలో ఎస్సి కుటుంబాలకు చెందిన భాదితులు భామండ్ల నరసయ్య, భామండ్ల బాలయ్య, భామండ్ల మొండయ్య, భామండ్ల రాజయ్య, భామండ్ల ఆంజనేయులు, భామండ్ల దుర్గయ్య, భామండ్ల నరసయ్య, భామండ్ల రవీందర్, భామండ్ల రమేష్, లక్ష్మణ్, తిరుపతి, పోశయ్య, రమేష్, మహేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

- అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు




**రామగిరి (ది క్రైమ్ న్యూస్) నవంబర్ 27:** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జిసిఎల్ 215 కు చెందిన ఎఫ్ బి ఎల్ (డీజిల్) యంత్రాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, అధికారులు బాలరాజు, వేణు కుమార్, రవిచంద్ర, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు ఇ.గంగాధర్, మందల కొమురయ్య, పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వరిగడ్డి కట్టలు దగ్ధం



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం గంగిపల్లిలో బుదవారం వరిగడ్డి లోడ్‌తో వెళ్తున ట్రాక్టర్ విద్యుదాఘాతానికి గురై గడ్డికట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శంషాబాద్ గ్రామానికి చెందిన రైతు గంగిపల్లి నుండి వరిగడ్డి కట్టలను ట్రాక్టర్‌లో శంషాబాద్ కు తీసుకెళ్తున్న క్రమంలో గ్రామపంచాయతీ వద్ద గడ్డిలోడుకు సర్వీసు వైరుతీగలు తగిలి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో వరి గడ్డికట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. గమనించిన స్థానికులు మంటలు అర్పడంతో పెను ప్రమాదం తప్పింది.

# ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మద్యం మత్తులో లారీ డ్రైవ్

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసిన పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లి వైపు ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ సాయంత్రం ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. మద్యం మద్యం మత్తులో అతివేగంగా అజాగ్రత్తగా కర్రల లోడ్‌తో ఉన్న లారీని డ్రైవరు జాతీయ రహదారిలో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ వాహన దారులులను ఇబ్బంది లకు గురిచేస్తూ లారీ అదుపుతప్పి రోడ్డుపై నాట్యం చేస్తున్నట్లు డ్రైవ్ చేస్తూ నడపడం చేస్తున్నాడు అనే సమాచారం పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కు అందిన వెంటనే సీఐ స్పందించి అక్కడికి చేరుకోని మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 360 పర్సెంటేజ్ రావడం జరిగింది.లారీని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. మద్యం మత్తులో లారీ డ్రైవర్ ఎవరికీ ప్రమాదం జరగకుండా వెంటనే స్పందించి ఎంతో మంది వాహనాలకు, వ్యక్తులకు ప్రాణ, ఆస్థి నష్టం కలగకుండా స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వారి సిబ్బందికి వాహనదారులు, ప్రజలు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# అధికారులతో సమన్వయ సమావేశం

## - నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

## - సమావేశంలో పోలీసు కమీషనర్‌తో పాటు పాల్గొన్న కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్పాయ్

**కరీంనగర్ టౌన్,నవంబర్27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పలు శాఖల అధికారులతో ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు భద్రతా, స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరు, కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కొరకై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖతో పాటు, ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్పోర్ట్ శాఖ , ఆర్ టి సి , స్మార్ట్ సిటీకి చెందిన ఎం. ఎస్. ఐ. సంస్థల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అదే విధంగా రోడ్డు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు శాఖల వారీగా అధికారులతో చర్చించారు.శాఖల వారీగా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించుటకు సహకరించాలని కోరారు. కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలన్నారు. సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. యూ టర్న్‌ల వద్ద బ్లింకింగ్ సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఫుట్ పాత్‌ల ఆక్రమణ తొలగింపు, పార్కింగ్ స్థలాల గుర్తించి కేటాయించడం , కూరగాయల, పండ్ల మార్కెట్ ను వేరే చోటుకు మార్చడం , యూటర్న్ ల ఏర్పాటు మరియు అవసరమైన చోట్ల జీబ్రా లైన్స్ , స్టాప్ మార్కింగ్స్ ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ని కోరారు. రోడ్డు మరమ్మత్తులు , అవసరమైన చోట యూ టర్న్ ల ఏర్పాటు, అవసరమైన చోట్ల రోడ్డు మధ్యలో గల డివైడర్ ని తొలగించడం వంటి సమస్యలు పరిష్కారించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. స్థానిక బస్ స్టాండ్ ఇన్ గేట్ వద్ద గల కార్గో ఆఫీస్ వలన వాహనాలు అధిక సంఖ్యలో ఆగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నందున ఆఫీసును బస్ స్టాండ్ ఆవరణలో రోడ్డు కి కొంత లోపల వైపు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బస్ స్టాండ్ లో గల సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు స్వామి , మాధవి ,లచ్చి రెడ్డి డి ఈ ఈ మున్సిపల్, బి మధు ఏఈఈ ఆర్ అండ్ బి , సురేష్ ఆర్ టి సి ఏటిఎం, సందీప్ స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

## - ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి



**పెద్దపల్లి, నవంబర్ 26 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు సుల్తానాబాద్ నుండి కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని. రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తేలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రులకు ఎంపీలకు , ఎమ్మెల్యేలకు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద ,మధ్యతరగతి ఉద్యమకారులుపాలు పంచుకున్నారు రాష్ట్రం కోసం వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం గోవుల రాజిరెడ్డి విజయ్ కుమార్ బింగి రాజు కట్ల ప్రతాప్ కల్వల తిరుపతి శేనం చేరాలు మేరా శంకరయ్య పత్తి తిరుపతి రెడ్డి కందుల సదా శివు పలకల నరసింహారెడ్డి మద్దల సంజీవ్ బండారి సుధాకర్ సతీష్ రవి మారం మల్లేశం మూల మల్లేశం ఖాదర్ పాషా చంద్రకల లలిత ఠాగూర్ అక్కపాక లక్ష్మి , బండారు చంద్రయ్య జాడి జంపయ్య తెలంగాణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని

# నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు

## - కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నుండి వేములవాడ వరకు మొదలైన పాదయాత్ర ప్రారంభోత్సవంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు పాల్గొని నడిచారు.. . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్‌ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుని అక్కడ ముగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసారయ్య, తెలంగాణ ఉద్యమకారులు రవీంద్ర చౌహన్, శ్రీనివాస్ నాయక్, మోదుగు ఆశీర్వాదం, బచ్చు రమణ, రెడ్డెబోయిన వర లక్ష్మి ఉమ్మడి ఖమ్మం డిస్ట్రిక్ట్ ఉమెన్ చైర్మన్, గాలి రాము గౌడ్, ఎల్లన్న గౌడ్, ఎస్.కె యాకోబు, సుందర్రావు, చక్రధర్రావు, కామని అనంత లక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, పద్మ, మరీ, యక లక్ష్మి, షేక్ యాకుబ్, గాలి రాము, అంకాలు చక్రధర్ రావు, చాగంటి ప్రసాద్, ఇనుప సుంధారావు, నారపొంగు వెంకటి, నారాపొగు సైధులు, లంజాపల్లి బాబు, కోప్పుల ముని, రచమళ్ళ ఉమాయాదవ్, ఆకారపు కృష్ణ వేణి, గద్దె వెంకటరమయ్య, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, డీఈఓలపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వేగురుపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రాం. రాజయ్యను విధుల నుండి "సస్పెండ్" చేయడంతో రాం రాజయ్య తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు.స్పందించిన తెలంగాణ హైకోర్టు సస్పెన్షన్ ఎత్తివేసి నాలుగు వారాలలో రాం రాజయ్యను తిరిగి పునర్నియామకం చేయాలంటూ ఆదేశాలను జారీ చేసింది. జారీ చేసి నెలరోజులు గడిచినా అధికారులు కాలయాపన చేస్తూ హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన కారణంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంతో పాటు, కలెక్టర్ పమేలా సత్పతి,డిఈఓ సి.హెచ్.వి.ఎస్. జనార్ధన్ రావు, మానకొండూర్ యం.ఈ.ఒ. మియాపురం మధుసూధనాచారీ లపై హైకోర్టులో "కోర్టు ధిక్కరణ కేసు" నమోదైనట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య తెలిపారు.





# భారతీయ జనతాపార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం

## - రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు . ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టముక్కుల సురేష్ రెడ్డి క్రియాశీల కార్యకర్తల కు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అత్యంత బలంగా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సందర్భంగా గ్రామ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బిజెపి పార్టీ ఎజెండాను ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసేయాలన్నారు ఇప్పటినుండి ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి తిరుగుతూ నరేంద్ర మోడీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ తెలిసే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజలందరూ కూడా బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సోమవారపు లావణ్య, బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, ముకిరి రాజు, సులువ లక్ష్మీనరసయ్య, మహావాది రామన్న, జనగామ శివరామ కృష్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్, ఆకుల శశికుమార్, జి మంజుల, వసంత, లక్ష్మి, గంధ్ర స్వరూప, పాలకుర్తి మల్లేష్, బూడిద రమేష్, సురేష్, చుక్కల రాములు, లింగం నాయక్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షావెల్ ప్రమాదానికి కార్మికులను బాధ్యులుగా చేయరాదు

## - సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఓసిపీ 5 ఉపరితల గనిలో షావేల్ దగ్ధానికి కార్మికులను బాధ్యులు చేయరాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తుమ్మల రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు అన్నారు. సింగరేణిలో తరచూ జరుగుతున్న ఓపెన్ కాస్ట్ అగ్ని ప్రమాదాలలో భాగంగా మంగళవారం సెకండ్ షిఫ్ట్ లో రామగుండం ఏరియాలో ఆర్జీ-వన్ ఓసిపి 5 నందు సర్ఫేస్ ఫీడర్ వద్ద, యార్డ్ టు లో సింధూ షావెల్ అగ్ని ప్రమాదానికి గురై మిషనరీ 70 శాతం కాలిపోయిందన్నారు కొద్దిపాటి సమయంలో షావెల్ ఆపరేటర్ కు ప్రాణాపాయం తప్పిందన్నారు , ఇట్టి మిషనరీ చాలా పాతదైపోవడం వల్ల సర్వే ఆఫ్ చేయవలసిన మిషనరీని అధికారులు పూర్తి మెయింటెనెన్స్ చేయకుండా కార్మికులతో బలవంతంగా విధులు నిర్వహిస్తూన్నారని అయన ఆరోపించారు. దీర్ఘకాలిక సమస్య ఉన్నటువంటి ఆయిల్ లీకేజీలను, సిపేజ్ లను అరికట్టకుండా, మిషనరీ ఆర్ పిఎం తగ్గించడానికి కూడా వీలు లేకుండా పని చేస్తున్నారని అన్నారు. మిషనరీకి ఆటో ఫైర్ సప్రెషన్ సిస్టం ఏ ఎఫ్ ఎస్ ఎస్ 180ళీ డిగ్రీస్ వేడి తగిలినప్పుడు ఆటోమెటిక్ గా ఫైర్ కంట్రోల్ చేయాల్సిన పరికరాలు పనిచేయకుండా ఉన్న కూడా మిషనరీని ఓకే లిస్ట్ లో పెట్టి బలవంతంగా పనిచేయించడాన్ని వ్యతిరేకిస్తూ పలుసార్లు మిషనరీ నడుపుతున్న ఆపరేటర్లు సమస్యలు చెబుతున్నా కూడా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రమాదం ఏమీ లేదు అని సమస్యను దాటవేస్తూ, ఆయిల్ లీకేజ్ ని అరికట్టకుండా, అధికారుల నిర్లక్ష్యం వల్ల సేఫ్టీని మరచి ప్రొడక్షన్ కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తు ,బలవంతంగా ఎక్విప్మెంట్ ను నడిపించడం వల్ల ఇట్టి ప్రమాదం జరిగిందన్నారు. ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే ఆపరేటర్లు సింగరేణి సంస్థ మనుగడకు కార్మికులందరూ సహకరించడానికి సిద్ధంగా ఉన్న సరైన మెయింటెనెన్స్ లేని మిషనరీ నడిపించడం వల్ల ఈ ప్రమాదం జరిగిందనన్నారు. సరైన మెయింటెనెన్స్ ఉన్న మిషనరీ తో ఉత్పత్తి ఉత్పాదకతలో దృష్టి సారించాలని, ఇట్టి ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు సంవత్సరాల తరబడి నిరంతరం సమస్యలు చెబుతూ ఉన్నా కూడా మెయింటెనెన్స్ కు సమయం ఇవ్వకుండా ప్రొడక్షన్ పేరుతో నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగిన ప్రమాదాన్ని ఎన్ సి డబ్ల్యూ ఏకార్మికులపై నెట్టివేయకుండా ఇప్పటికైనా అధికారులు ధోరణి మార్చుకోవాలన్నారు. ఈ ప్రమాదానికి కార్మికులను బాధ్యులుగా చిత్రీకరించరాదని అట్టి ప్రయత్నం చేస్తే కార్మికుల మనోభావాలను దెబ్బతీసినట్టేనని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



**లక్షెట్టిపేట, నవంబర్ 27( క్రైమ్ న్యూస్ ):** పట్టణంలోని స్థానిక దళిత అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని బుధవారం మున్సిపల్ కమీషనర్ కల్లెడ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో పలు రకాల రిజిస్టర్స్ ను పరిశీలించారు. మొత్తం విద్యార్థులు, సిబ్బంది సంఖ్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై పలు రకాల డేటా తీసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత డేటాను ఆన్లైన్ లో పొందుపరుస్తున్నట్లు ఆయన వివరించారు. వసతి గృహ విద్యార్థుల సంఖ్య, మెనూ ప్రకారం భోజనం, పరిశుభ్రత ఇతర వివరాలను పొందుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు వసతి గృహంలో స్టోర్ రూమ్ లో సరుకులు, వంటగదితో పాటు బాత్ రూమ్ లను కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమాధికారి రాజుకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత పై కూడా దృష్టి పెట్టి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మందులు అందుబాటులో ఉన్నాయా? అని హేచ్ డబ్ల్యూ ఓ ను అడిగి ప్రభుత్వ ఆసుపత్రి మందులను మాత్రమే వాడాలని సూచించారు. అంటువ్యాధులు రాకుండా పరిశుభ్రత కోసం విద్యార్థులకు శానిటైజర్ లను కూడ అందుబాటులో ఉంచాలన్నారు. మెనూ పట్టిక పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. అనంతరం వసతి గృహ సంక్షేమాధికారి రాజు హాస్టల్ బయట పరిసరాల్లో మురికి కాల్వ, చెత్త తొలగింపుపై కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే మున్సిపల్ సిబ్బందితో ఆయా పరిసరాలను అప్పటికప్పుడు కమీషనర్ శుభ్రం చేయించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ వెంట హెచ్ డబ్ల్యూ ఓ రాజు, హాస్టల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కవిత మీద జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవలి...

### - భారతదేశానికి స్వతంత్ర వచ్చి డెబ్బై ఎడు ఏళ్లు గడుస్తున్న బిసి సమస్యలు పరిష్కరం కాకపోవాడానికి కారణం మన బిసిలే గుంజపడుగు హరిప్రసాద్ యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు



**కరీంనగర్ టౌన్,నవంబర్27(ది క్రైమ్ న్యూస్):** గతంలో వామపక్ష ఉద్యమంలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కూడ అగ్రవర్ణాలకు చెందిన అనేక మంది నాయకులు బిసిల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసినారు తమ ప్రాణాలను సైతం అర్పిచారు. అదేవిధంగా నందమూరి తారక రామారావు కమ్మ సామజిక వర్గం అయినప్పటికీ బిసిలు ఈరోజు రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా ముందు ఉన్నారు అంటే అనాడు నందమూరి తారక రామారావు అందించిన ప్రోద్బలమే మరి ఎన్టీఆర్ ఓసి కాబట్టి వారు బిసిల కోసం ఏం చెయ్యవద్దు అని అనాడు అంటే ఈ రోజు బిసి లలో ఇంతా రాజకీయ చైతన్యం వచ్చేదా అని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అడుగుతున్నాం. జాజుల శ్రీనివాస్ గౌడ్ కవిత గురించి వారు మాట్లడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. జాగృతి సంస్థ అధ్యక్షురాలుగా, మాజీ పార్లమెంట్ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా వారికి ఉన్న బిసి ఉద్యమ అలోచన బిసిలకు జరుగుతున్న అన్యాయం పైన అణచివేత పైన రాజకీయమైన నిర్లక్ష్యపు వైఖరి మీద నేను బిసి కాకపోయినా బిసిల సమస్యలు వారి స్థితిగతులు తెలిసిన ఒక ఉద్యమ నాయకురాలిగా కవిత ముందుకు రావడాన్ని స్వాగతించాల్సింది పోయి కవిత మీద అవాకులు చవాకులు ఎవ్వరూ పేలిన మన బిసిలే చూస్తూ ఉరుకోరు అని వారు చెబుతున్నాం. బిసి లకు రాజ్యాధికారం రావాలి బీసీల కోసం కొట్లాడుదాం అని చెప్పి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆద్వర్యంలో కవిత మాట్లాడిన విషయం మర్చిపోవద్దు. కేసీఆర్ కూడ బీసీల ఎదుగుదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసినారు. బిసిలలో ఎలాగైనా రాజకీయ చైతన్యం తీసుకుని రావాలి అని కవిత పోయిన సంవత్సరం గతంలోనే ఉమ్మడి పది జిల్లాల్లో బిసి రాజ్యాధికారం కోసం బిసి కుల సంఘాల నాయకులతో బిసి మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టడం మర్చిపోయారా బీసీల కోసం పోరాటం చెయ్యలన్న, వారి హక్కుల సాధన కోసం పని చెయ్యలన్న బిసిలే అయి ఉండాల్సిన అవసరం లేదు చేసే వారికి సామాజిక స్పృహ కలిగి ఉంటే చాలు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బిసి కులగన చేయాలని దేశవ్యాప్తంగా చెబుతున్నారు మరి వారు బిసి నా. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కోసం అనేక కార్యక్రమాలు చేస్తాను అని ప్రకటించారు వారు బిసి కాదు అని వారు బిసిలకు చేస్తామని ప్రకటించిన కార్యక్రమాలు వద్దు అని ప్రకటించే శక్తి జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ఉందా అని ప్రశ్నిస్తున్నాం. ఈరాష్ట్రంలో కాదు దేశంలో ఎక్కడైనా ఎవ్వరైనా బీసీల కోసం బిసి అధికారం కోసం బిసిలకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు పోరాటం చేస్తామని ముందుకు రావడం తప్పేమికాదు. బిసి ఉద్యమ బలోపేతం కోసం బిసిలు సామాజిక కోణంలో ఆలోచించే ఓసి ఎవ్వరూ వచ్చిన వారిని స్వాగతించాలి బిసిలు కూడ బిసి హక్కుల సాధన కోసం కలిసి పని చెయ్యాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# కార్మికులకు కనీసం వేతనం 26,000 ఇవ్వాలి





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పట్టణాలు నగరాలు మహా నగరాలలో పరిశుద్ధ సేవలు చేస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు నెలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవిలి అన్నారు. నేడు తొర్రూర్ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ మనుషులు ఎవరూ చేయలేని పనిని చేస్తూ ప్రజలను వారి ఆరోగ్యాలను కాపాడుతూ సమాజ సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ఆయన అన్నారు. ప్రధానమంత్రి ముఖ్య మంత్రిలు మున్సిపల్ కార్మికులకు సన్మానాలు చేస్తూ శాలువలు కప్పితే కార్మికుల కడుపులు నిడవని సరైనవేతనాలను అందిస్తేనే శ్రమకు తగ్గ ప్రతిఫలం అవుతుందని అన్నారు. మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తూ వారికి అర్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు పిచ్చి అనేక సంవత్సరాలు గడిచిన ఆ తీర్పు అమలుపై పాలకులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి వారికి తగు న్యాయం చేయకపోతే ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీని 19మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బావంతి రామస్వామి, ఉపాధ్యక్షులు మాచర్ల మురళి గూడేల్లి నవీన్ ఎం యాకయ్య ప్రధాన కార్యదర్శి అర్వపల్లి శివ సహాయ కార్యదర్శి ధర్మారపు రాజు వేల్పుల సుగుణ వెంకన్న కోశాధికారి ఎర్ర సురేష్ కార్యవర్గ సభ్యులుగా సోమయ్య రమేష్ చంద్రమ్మ అనిత రాములమ్మ గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి రవి ని ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ మహేందర్, జిల్లా నాయకులు మగలపెల్లి ప్రసాద్ అర్వపల్లి వెంకన్న నరసింహ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

# ముంపు ప్రాంత రైతులను వెంటనే ఆదుకోవాలి

### - మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** సుందిళ్ల ప్రాజెక్టు ముంపు ప్రాంతాలైన సుందిళ్ల, జనగామ రైతులను ఆదుకోవాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును రైతులు వేడుకున్నారు. రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న లక్ష్మీనరసింహస్వామి యాగానికి బుధవారం వచ్చిన మంత్రిని కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ప్రాజెక్టు నిర్మాణంతో తమ పంటపొలాలు మునిగిపోయాయని, వాటికి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అటు భూమి కోల్పోయి ఇటు పంట చేసుకునే అవకాశం లేకపోవడంతో నానా విధాలుగా ఇబ్బంది పడుతూ ఆర్థికంగా కూడా చాలా నష్టపోయామని, ఇప్పటికైనా సుందిళ్ల జనగామ ముంపు ప్రాంత రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన రైతులు సుందిళ్ల మాజీ సర్పంచ్ మందల బక్కారెడ్డి, రుద్ర బట్ల వామన్, గోపాల్ జీ, మందల దేవేందర్ రెడ్డి, గర్రెపల్లి వెంకన్న గౌడ్, ముంపు ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్

### - ప్రగతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 27:** విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని ప్రగతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి పేర్కొన్నారు. సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయట పడుతుందని తెలిపారు. బుధవారం ప్రగతి పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కేశవ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో తయారుచేసిన పరికరాలపై గురించి స్టూడెంట్స్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఫెర్ నమూనాలు సైన్స్, టెక్నాలజీ పైన వివిధ రకాల ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు అందులో ముఖ్యమైనవి ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సమాచారం, వ్యర్థాల నిర్వహణ,వనరుల నిర్వహణ,గణిత నమూనాలు, కంప్యూట రైజేషన్ థింకింగ్ పై అంశాలపై 80 రకాల ఎగ్జిబిట్స్ నమూనాలు విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ప్రారంభించి ఎగ్జిబిట్స్ చేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని అనుసరించి తమ మేదో సంపత్తిని పెంపొందించు కోవాలని విద్యార్థి, విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రాము, సైన్స్ ఉపాధ్యాయుడు టీ. సత్యనారాయణ, రవీందర్, వీర రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# ఆహ్లాదం పంచని ప్రకృతి వనం..?

# అంతటా అపరిశుభ్ర వాతావరణం

## • పల్లె ప్రకృతి వనాలపై పర్యవేక్షణ ఏది



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 27:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండల పరిధిలోని నాగేపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రజల కోసమా..? మందుబాబుల కోసమా..? అంటూ పలువురు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనంపై పర్యవేక్షణ లేని కారణంగానే అలంకారప్రాయంగా కనబడుతుందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గత పాలకుల హాయంలో ఏర్పాటైన పల్లె ప్రకృతి వనాలు వెలవెల పోవడంతో పాటుగా మద్యం ప్రియులకు అడ్డగా మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల పరిధిలోని నాగేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంపై అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే అలంకారప్రాయంగా మిగిలిపోయింది. ప్రకృతి వనాల ఏర్పాటుకు లక్షలు ఖర్చు చేసినప్పటికీ లక్ష్యం నెరవేరకపోగా ప్రజలకు మాత్రం ఆహ్లాదకర వాతావరణాన్ని అందించలేక పోతున్నాయి. ప్రకృతి వనం ప్రారంభంలో పచ్చని మొక్కలతో కళకళలాడినా... నేడు పందులు, పశువులకు, మందుబాబులకు అడ్డాగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాకింగ్ ట్రాక్ అధ్వానంగా మారగా... కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బేంచీల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచాయి. ఫౌంటెన్ సైతం నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ఉదయం, సాయంత్రం సమయంలో కొద్దిసేపు వాకింగ్‌తో పాటు సేద తీరడానికి



పల్లె ప్రకృతి వనంలో చెత్త చేదారం అడుగు పెడితే విషసర్పాలు, పశువులు కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెప్రకృతి వనం దుస్థితిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదని వాపోతున్నారు. ప్రకృతి వనం ప్రారంభ సమయంలో పచ్చని మొక్కలతో కళకళలాడిన నేడు ఎండిపోయి పశువులకు మందుబాబులకు అడ్డాగా నిలుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాకింగ్ ట్రాక్ అధ్వానంగా మారడంతో వాకింగ్ చేసేవారికి ఇబ్బందికరంగా మారింది. కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయగా వాటి చుట్టూ పనికిరాని పిచ్చి మొక్కలు వెలసి ఉన్నాయి. ఫౌంటెన్ సైతం నిరుపయోగంగా దర్శనమిస్తుంది. అంతేకాకుండా విష



సర్పాలకు నిలయంగా కూడా పల్లె ప్రకృతి వనం ఉందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో పల్లె ప్రకృతి వనం దుస్థితిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ స్పందనలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో కొద్దిసేపు వాకింగ్ తో పాటు సెద తీరడానికి పల్లె ప్రకృతి వనంలో అడుగు పెడితే పోతే విష సర్పాలు పశువులు కనబడుతున్నాయని గ్రామ వాసులు అసహనాన్ని వెలబుచ్చుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అపరిశుభ్రంగా మారిన పల్లె ప్రకృతి వనాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే విధంగా చూడాలని చలికాలాన్ని రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పల్లె ప్రకృతి వరాలు పచ్చదనంతో కళకళలాడే విధంగా చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

**శుభ్రం చేయిస్తాం కార్యదర్శి:**

నాగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయిస్తాం. ఆహ్లాదకర వాతావరణ కలిగించే విధంగా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కొత్త మొక్కలు నాటించే కార్యక్రమం చేపడతాం. వాకింగ్ ట్రాక్ చుట్టు పేరుకుపోయిన చెత్తను కూడా తొలగించే ప్రజలకు ఉపయోగపడే విధంగా చూస్తాం.

# టెక్నాలజీతో 50 సెల్ ఫోన్లు స్వాధీనం

## - బాధితులకు అప్పగించిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి

**హుజరాబాద్ నవంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని ( సి ఈ ఐ ఆర్ పోర్టల్) ఉపయోగించి సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్‌లో ముఖ్యమైన డాటాను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్ బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు





# మాల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ఎండపల్లి, నవంబర్27(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం వద్ద మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునేందుకు జరుగుతున్న పోరాటంలో భాగంగా హైదరాబాదులో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు మాలలంతా తరలివచ్చేందుకు సిద్ధం కావాలని మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బోల్లం మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల సత్యం, మండల అధ్యక్షులు రెడ్డిమల్ల తిరుపతి, మండల నాయకులు గౌరీ ప్రభాకర్, కోడి గంగయ్య, కంది విష్ణుమూర్తి, దేవి రవీందర్, గాదం భాస్కర్,బంద్ర గంగాధర్, దేవి అనిల్, కేడం చంద్రయ్య, జువ్వ శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్ ,ఆల్క సుందర్, కారంగుల శ్రీనివాస్, దాసండ్ల ప్రణయ్, మేకల లక్ష్మణ్ ,నూకల దామోదర్, రెడ్డిమల్ల నవీన్, కేడం విజయ్, గౌరి చిరంజీవి, గుమ్మడి వినోద్, గంధం కిరణ్, నమిలకొండ రాజలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం వంట చేసేవారు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...

## - జమ్మికుంట ఎంపీడీవో భీమేష్



**జమ్మికుంట నవంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** కొరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పై వచ్చిన ఫిర్యాదు పై ఏపిఎం (ఎస్ ఇ ఆర్ పి) తో కలిసి పాఠశాలలో విచారణ చేయడం జరిగినది. విచారణ లో వచ్చిన అంశాలపై నిర్వాహకురాలు నిన్న ఆరోగ్యం సరిగా లేనందున నిన్న వాళ్ళ కుటుంబ సభ్యుల చే వంట చేయించడం జరిగినదని ఇటువంటి తప్పిదం జరగకుండా చూస్తామని తెలియచేయడం జరిగినది. వారం రోజులు గ్రామ సంఘం చే ప్రతి రోజు పిల్లలకు వండిచే ఆహారాన్ని చెక్ చేయమని చెప్పడం జరిగినది. ఏ విధమైన లోపాలు ఉన్న వెంటనే గ్రామ సంఘం చే మరొక గ్రూప్ నీ ప్రతిపాదించి మధ్యాహ్న భోజన పనిని అప్పగించవలసినదిగా గ్రామ సంఘం నకు చెప్పడం జరిగినది. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో భీమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ ప్రత్యేక అధికారి (ఎంఏఓ), పంచాయితీ సెక్రటరీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివోఏ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...

## - ఉచిత కంటి శస్త్ర చికిత్సకు 150 మంది తరలింపు



**హుజురాబాద్ నవంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి సింగపూర్ కు చెందిన జయన్న ఫౌండేషన్ సరిత జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి చక్కని స్పందన లభించింది. సుమారు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులు ఉచితంగా అందజేశారు. కంటిలో శుక్లాలు కలిగి ఉన్న చిన్నచిన్న కురుపులు గడ్డలు కలిగి ఉన్న వారికి, శస్త్ర చికిత్స అవసరమైన వారిని 150 మందిని ఎంపిక చేసి వారందరిని రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాదులో కంటి ఆసుపత్రికి తరలించారు. గుడిపాటి సరిత వాహనాల ముందు కొబ్బరికాయ కొట్టి వాహన ర్యాలీని ప్రారంభించారు. వారందరికీ జైయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, అంతేగాక వారికి భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకుడు గుడిపాటి సరిత- జైపాల్ రెడ్డి వివరించారు. త్వరలో హుజురాబాద్ మండలంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే మహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జయపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని చీకటి మయమైన బతుకులలో వెలుగులు నింపుకోవాలని జయపాల్ రెడ్డి సూచించారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలను దూషిస్తూ పోస్టులు పెట్టిన బిజెపి మాజీ మండలాధ్యక్షుడిపై కేసు నమోదు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లోని ఎల్ఎండి పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కుల గణనను వ్యతిరేకించడమే కాక పార్లమెంట్ లో కులగననణనకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని కించపర్చే విధంగా బూతులు తిడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టింగ్లు పెట్టిన తిమ్మాపూర్ మాజీ బీజేపీ మండలాధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు చెన్నబోయిన రవి ఆధ్వర్యంలో నాయకులు బండారి రమేశ్, ఆశిక్ పాషా, మాచర్ల అంజయ్య, మెరుగు మోహన్, వరాల అనిల్ లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిమ్మాపూర్ ఎస్ఐ తాండ్ర వివేక్ కేతిరెడ్డి అంజిరెడ్డిపై కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి విఫలం.. మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి : సంజయ్ రౌత్



**మహారాష్ట్ర:** మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా తేలలేదు. నాలుగు రోజులుగా ఈఅంశంపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. గత శాసనసభ గడువు మంగళవారంతో ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై మహారాష్ట్రలో ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టాలన్నదానిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో మహాయుతి కూటమి విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి భారీ మెజారిటీ వచ్చింది. నవంబర్ 26వ తేదీతో శాసనసభ పదవీకాలం కూడా ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. ఇప్పటి వరకూ ముఖ్యమంత్రిని కూడా నిర్ణయించలేదు. మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అనే పరిస్థితి వచ్చినప్పుడు 26వ తేదీలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించాలి' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీకి 132, శివసేనకు 57, ఎన్సీపీకి 41 స్థానాలు లభించాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. కొత్త ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టేవరకూ ఆపద్ధర్మంగా కొనసాగాలని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ షిండేను కోరారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల, వెంకటాచారి, సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్, ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సిసి వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు,వెలుగు సంతోష్, సెంటర్ ఇంచార్జ్ లు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధేశాల మేరకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి డబ్ల్యు సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మరియు డాక్టర్ రంజిత్ కుమార్, మరియు నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మాట్లాడుతూ యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువతకి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి, అధ్యాపక బృందం, నారాయణ, రాంబాబు, లక్ష్మి బంజారా యువజన సంఘం అధ్యక్షుడు ఎన్ రమేష్ నాయక్, మరియు నవయువజన సంఘం అధ్యక్షుడు బి వీరన్న కార్యక్రమంలో పాల్గొన్నారు.




# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న

# ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి

## - జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య

## - జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్‌కు వినతి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** న్యూస్ గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.0

# మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు...

## - ప్రథమ ప్రాధాన్యతగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

## - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**జమ్మికుంట నవంబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ యాత్ర జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ కె సి ఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఉద్యమకారులను గుర్తించలేదు. కె సి ఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసింది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలము ప్రకటించడంతో ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు తమ వంతు అభినందనలు తెలుపుతూ వేములవాడ రాజేశ్వర స్వామివారికి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర చేయడం జరుగుతుందని ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలిపారు.ఈ పాద యాత్రతో కరీంనగర్ రోడ్లు అన్నీ ఉద్యమకారులతో నిండిపోయినాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఓరుగంటి ఆనంద్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నీల నాగరాజు నియోజకవర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, సంపత్, వేణుగోపాల్, మల్లేష్, మూడేళ్ల కుమారస్వామి, రాజబాబు, అక్కపల్లి నవీన్, సతీష్, అఫ్జల్, జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగా ఉద్యమకారులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

## - ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి






**రామగిరి, (ది క్రైమ్ న్యూస్), నవంబర్ 27:** పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు రాష్ట్ర కన్వీనర్ , జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామనిరాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తేలిపారు.మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులకు , ఎంపీలకు , ఎమ్మెల్యేలకు ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు పలుకున్నారు అని రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూనె రాజేశం, గోవుల రాజిరెడ్డి, విజయ్ కుమార్, బింగి రాజు కట్ల ప్రతాప్, కల్వల తిరుపతి, శేనం చేరాలు, మేరా శంకరయ్య, పత్తి తిరుపతి రెడ్డి, కందుల సదా శివు , పలకల నరసింహారెడ్డి , మద్దల సంజీవ్, బండారి సుధాకర్, సతీష్ రవి, మారం మల్లేశం, మూల మల్లేశం, ఖాదర్ పాషా, చంద్రకల, లలిత ఠాగూర్, అక్కపాక లక్ష్మి, బండారు చంద్రయ్య , జాడి జంపయ్య , తెలంగాణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి

## - ఐటి పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 27:** తెలంగాణాతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్‌లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో భేటీ అయ్యారు. ఆ దేశపు గౌరవ కాన్సులేట్, సుచిర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఓ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు శ్రీధర్ బాబు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని శ్రీధర్ బాబు ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతకుంట వెంకటరమణా రావు (పెద్దపల్లి), మందుల సామేల్ (తుంగతుర్తి), పరిశ్రమల శాఖ కమిషనర్ డా.మల్సూర్, టీజీఐఐసీ సిఇఓ వి.మధుసూదన్ లు కూడా పాల్గొన్నారు.

# వయసు సెంచరీ కొట్టాలంటే..



ఏజ్ యాభైదాటాక కొన్ని ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు అలవాటైన ఆహార నియమాలే కొనసాగిస్తానంటే.. అరవైలోనే ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుంది. డెబ్బయ్ దాటకుండానే రనౌట్ అయ్యే ప్రమాదమూ ఉంది. యాభై ఏండ్లు దాటాక జీర్ణశక్తి కాస్త మందగిస్తుంది. శరీర పోషక అవసరాలూ మారుతుంటాయి. మలివయసులో ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని రకాల ఆహార పదార్థాలను దూరంగా ఉంచడం ఎంతైనా మంచిది. అవేంటంటే.. వేపుళ్లు వద్దు: వయసులో హాఫ్ సెంచరీ కొట్టాక.. రోజువారీ ఆహారంలో వేపుళ్ల కోసం వేయించుకు తినడం మానేయాల్సిందే! పండుగకో పబ్బానికో రుచి చూడొచ్చు కానీ, ప్రతిరోజూ కరకరలాడే వేపుళ్లు తింటే ప్రమాదమే! వాటిలో ఉండే నూనె శరీరానికి మంచిది కాదు. పైగా పొట్టలో కొలెస్ట్రాల్ కూడా పేరుకుపోతుంది. అంతగా తినాలి అనుకుంటే.. ఎయిర్ ఫ్రయిర్‌లో గానీ, ఓవెన్‌లో గానీ తయారుచేసుకుంటే కాస్త మంచిది! చక్కెరకు చెక్: జ్యూస్, గ్రీన్ టీ, బలవర్ధకం.. లాంటి లేబుల్స్ చూసి అవి ఆరోగ్యవంతమైనవి అనుకొని మోసపోతుంటాం. నిజానికి చూడాల్సింది అందులోని చక్కెర శాతం. అవి నడివయసుకు మంచివి కావు. చక్కెరకు చెక్ పెడితే గానీ, కొలెస్ట్రాల్‌కు కామా పడదు! చాపల్యం చాలు: యాభై ఏండ్లు వచ్చే వరకు ఆస్వాదించిన రుచులు చాలు. జిహ్వ చాపల్యాన్ని ఎంత వదులుకుంటే అంత ఆరోగ్యం. రుచుల కోసం ప్యాకేజ్డ్ ఫుడ్‌కు అలవాటుపడితే చేటు తప్పదు. వీటిలో కనిపించకుండా చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని హిడెన్ షుగర్ అంటారు. వీటి బదులు తాజా పండ్లు తినడం మంచిది. మందుకు నో: వయసు పెరుగుతున్న కొద్దీ.. మద్యం వల్ల కలిగే దుష్ఫలితాలూ పెరుగుతాయి. మద్యంతో కాలేయం మీద ఒత్తిడి పెరుగుతుంది. యాభయ్యో పుట్టినరోజు నాడు డ్రింకింగ్ హ్యాబిట్‌కు స్వస్తి పలకండి. ఉప్పు ముప్పు: రోజువారీ ఆహారంలో 2300 మిల్లీగ్రాములకు మించి ఉప్పు ఉండకూడదన్నది నిపుణుల మాట. కానీ, మనం అంతకు ఎన్నో రెట్లు లాగించేస్తుంటాం. నడివయసులో వచ్చే అధిక రక్తపోటు లాంటి సమస్యలను ఉప్పు తీవ్రతరం చేస్తుంది. వీలైనంత వరకు ఉప్పు తగ్గించడం అత్యవసరం అని గుర్తించండి.



## ఈ ఆహారంతో కిడ్నీలు పదిలం

కిడ్నీలను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పోషకాలతో నిండిన సమతులాహారం కీలకం. ఆహార నియమాల్లో చిన్నపాటి మార్పులతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సోడియం, పాస్ఫరస్, పొటాషియంతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవడం కిడ్నీలపై అదనపు భారం మోపుతుంది. ఇతర కాంప్లికేషన్స్ తలెత్తకుండా ఈ తరహా ఆహారాన్ని తగిన మోతాదు మించకుండా చూసుకోవాలి. అధిక ప్రొటీన్ ఆహారం కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాలపై పనిభారం పెంచుతుంది. ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్ల కిడ్నీ పనితీరుకు ఊతమిస్తాయి. పండ్లు, కూరగాయలతో పాటు తృణధాన్యాలను తీసుకోవడం, బీపీ, శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతో కిడ్నీ పనితీరు మెరుగవుతుంది. విటమిన్స్, మినరల్స్‌తో కూడిన ఆహారం కిడ్నీలకు మేలు చేయడంతో పాటు రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపకరిస్తాయి. ఇవి వాపు ప్రక్రియ నివారించి, రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పోషకాహారంతో పాటు సమతులాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి పండ్లలో ముఖ్యంగా జామ, యాపిల్, పియర్, పపాయ, పైనాపిల్ తీసుకోవాలని చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఇక ఐరన్, విటమిన్ కే వంటి కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలకూర, కేల్ వంటి ఆకుకూరలు తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఫిష్, తోఫు వంటి లీన్ ప్రొటీన్ కిడ్నీ ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.



## ఈ అద్భుతమైన ఆకుపచ్చపండు రోజూ తింటే.. డాక్టర్‌తో పని లేదు.. మందుల అవసరమే ఉండదట..!

సీజనల్ పండ్లలో అవోకాడో ఒక ప్రసిద్ధ పండు. అవకాడోలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇది అధిక కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు , ఫైబర్, ఖనిజాలు, ప్రోటీన్లతో సహా అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఇది రుచికరమైన, పోషకమైన పండు. అవకాడో మన జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది మధుమేహం, క్యాన్సర్, అజీర్ణం, డయేరియా వంటి వ్యాధుల నుండి ఉపశమనాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. అవకాడో పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఆర్థరైటిస్‌లో మేలు చేస్తుంది: ఆర్థరైటిస్‌లో అవకాడో చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది. ఇది కీళ్ళు, కణజాలం, కండరాల వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణ : అవకాడో అధిక కొవ్వు, తక్కువ కార్బోహైడ్రేట్ ఆహారం. తక్కువ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అవకాడో అనేది శక్తిని పెంచే ఆహారం. అధిక రక్తపోటు నుండి ఉపశమనం: అవోకాడో ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రక్త కణాలను నయం చేయడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. క్యాన్సర్‌లో మేలు చేస్తుంది: ప్రోస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో అవకాడో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మోనోశాచురేటెడ్ కొవ్వులో కెరోటినాయిడ్లు తగినంత ఉంటాయి.. ఇది క్యాన్సర్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవకాడో పండ్లలో ఫ్లేవనాయిడ్స్, సపోనిన్లు, టానిన్లు ఉంటాయి. ఈ సమ్మేళనాల సహాయంతో ఇది ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. చర్మ సమస్యలను నయం చేయడానికి : యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉండే అవకాడోస్ తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అవకాడో అనేక చర్మ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో మేలు చేస్తుంది.

## శరీరం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే వీటిని తప్పక తీసుకోవాలి.. లేదంటే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే!



ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు సరిపడా నీళ్లు తాగాలని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ రోజువారీ పనుల్లోపడి నీటిని సమృద్ధిగా నీళ్లు తాగరు. రోజంతా గడచిన తర్వాత ఎక్కువ నీరు తాగలేదనే విషయం గుర్తుంది. కానీ ఇలా మళ్లీ మళ్లీ జరిగితే, మీరు పెద్ద ఇబ్బందుల్లో పడతారు. అందుకే రోజంతా తగినంత నీరు త్రాగాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వేసవిలో శరీరంలో నీటి శాతాన్ని పెంచడానికి, నీటి శాతం ఎక్కువగా ఉండే కొన్ని రకాల పండ్లు, కూరగాయలను కూడా తినవచ్చు. అవసరమైతే, పండ్ల రసాలు కూడా తాగవచ్చు. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత 1 గ్లాసు నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. రోజులో ప్రతి భోజనానికి కనీసం అరగంట ముందు ఒక గ్లాసు నీరు త్రాగాలి. ఇలా చేస్తే ఆహారం జీర్ణమవడంతోపాటు ఆహారంలోని పోషకాలు సమృద్ధిగా శరీరానికి అందుతాయి. నిమ్మకాయ-పుదీనా లేదా దోసకాయ-తులసి ఆకులతో తయారు చేసిన నీటిని కూడా త్రాగవచ్చు. నీటి రుచి మారడంతో, మళ్లీ మళ్లీ నీరు తాగాలనే విషయం మీరు గుర్తుంచుకుంటారు. మొదట్లో కాస్త కష్టంగా అనిపించినా క్రమంగా అది అలవాటుగా మారుతుంది. ఇది మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అనేక వ్యాధుల నుంచి తేలిగ్గా బయటపడవచ్చు. శరీరం హైడ్రేట్ గా ఉండాలంటే తాజా పండ్లు తినాలి. ఎండాకాలం వచ్చిందంటే చాలు పుచ్చకాయలు మార్కెట్‌లో అధికంగా దొరుకుతాయి. ప్రతిరోజూ కొన్ని పుచ్చకాయ ముక్కలు తినడానికి ప్రయత్నించాలి. పుచ్చకాలయలోని పోషకాలు శరీరంలో నీటి కొరతను తీరుస్తుంది. పంటినొప్పికి.. ఇంటి చిట్కాలు పంటినొప్పి.. భరించలేని సమస్య. దాని ప్రభావం ముఖం, తలమీద కూడా ఉంటుంది. కారణం ఏదైనా పంటినొప్పికి మనవాళ్లు ఇంటిచిట్కాలకే ప్రాధాన్యం ఇస్తారు.

## బీకేర్‌ఫుల్..! శరీరంలో ఈ ఖనిజం లోపం ఉంటే జుట్టు నెరిసిపోతుందట..

అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే.. మనం తీసుకునే ఆహారంలో ఖనిజాలు, విటమిన్లు, పోషకాలు ఉండేలా చూసుకోవాలి.. అలాంటి ముఖ్యమైన ఖనిజాల్లో రాగి ఒకటి.. రాగి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది.. కానీ ఇది తక్కువ పరిమాణంలో అవసరం. ఈ పోషకం ఎర్ర రక్త కణాలు, ఎముకలు, బంధన కణజాలం, కొన్ని ముఖ్యమైన ఎంజైమ్‌లను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. కాపర్ కొలెస్ట్రాల్ ప్రాసెసింగ్, మీ రోగనిరోధక వ్యవస్థ సరైన పనితీరు, కడుపులో శిశువుల అభివృద్ధికి కూడా కాపర్ అవసరం.. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఆరోగ్యకరమైన వయోజన వ్యక్తికి ప్రతిరోజూ 900రాగి అవసరం.. ఈ పోషకం లోపం వల్ల అలసట, బలహీనత, తరచుగా అనారోగ్యం, బలహీనమైన, పెళుసుగా ఉండే ఎముకలు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నడవడంలో ఇబ్బంది, చలికి సున్నితత్వం, లేత చర్మం, జుట్టు నెరిసిపోవడం, కంటి చూపు కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి.. అందుకే.. కాపర్ రిచ్ ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలి.. రాగి సమృద్ధిగా ఉండే పదార్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. కాపర్ రిచ్ ఫుడ్స్.. నట్స్ ను పోషకాల నిధి అని పిలుస్తారు. వీటిలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో రాగి కూడా సమృద్ధిగా లభిస్తుంది. బాదం, వేరుశెనగ లాంటి వాటని తింటే ఈ పోషకానికి లోటు ఉండదు రొయ్యలు సముద్రపు అడుగుభాగంలో ఎక్కువగా ఉంటాయి. ఇంకా పలు ప్రాంతాల్లో వీటిని పెంచుతారు. రొయ్యల మాంసంలో తక్కువ కొవ్వు ఉంటుంది. అంతేకాకుండా అధిక ప్రోటీన్, సెలీనియం, విటమిన్ 12తో సహా పలు విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. అంతేకాకుండా, ఇందులో రాగి కూడా పుష్కలంగా ఉంటుంది. డార్క్ చాక్లెట్: డార్క్ చాక్లెట్‌ని ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు.. ఇందులో కోకో ఘనపదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. తక్కువ చక్కెర కంటెంట్ కూడా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని నిత్యం తినడం వల్ల శరీరానికి రాగి పుష్కలంగా అందుతుంది. తృణధాన్యాలు: తృణధాన్యాలు (గింజలు) వంటి వాటిల్లో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో రాగి పుష్కలంగా లభిస్తుంది. ఇందులో నువ్వులను రాగి పవర్‌హౌస్ అని కూడా పిలుస్తారు. ఆకు కూరలు: గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ దాదాపు అన్ని మంచివే.. వీటిలో అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, ఫోలేట్ ఇందులో ఉంటాయి. బచ్చలికూర, పాలకూర లాంటివి తింటే శరీరంలో రాగి లోపం అనే మాటే ఉండదు.

## పంటినొప్పికి.. ఇంటి చిట్కాలు



పంటినొప్పి.. భరించలేని సమస్య. దాని ప్రభావం ముఖం, తలమీద కూడా ఉంటుంది. కారణం ఏదైనా పంటినొప్పికి మనవాళ్లు ఇంటిచిట్కాలకే ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి ప్రభావవంతమైన చిట్కాలు ఓ ఐదు ఉన్నాయి. అయితే, ఇవి వైద్యుడి చికిత్సకు ప్రత్యామ్నాయాలు మాత్రం కాదు. చిట్కాలు ప్రయోగించినా పంటినొప్పి తగ్గలేదంటే వైద్యుణ్ని సంప్రదించడం మానుకోవద్దు. ఉప్పునీళ్లు ఉప్పులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఉప్పునీళ్లను పుక్కిలించినప్పుడు నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించిపోతుంది. నొప్పి, మంట కూడా తగ్గిపోతుంది. దీనికోసం ఓ గ్లాసు గోరువెచ్చటి నీళ్లలో టీస్పూన్ ఉప్పు కలుపుకోవాలి. ఈ ద్రావణాన్ని ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయాలి. ఇలా రోజులో కొన్నిసార్లు చేస్తూ ఉండాలి. ముఖ్యంగా తిన్న తర్వాత, పడుకునే ముందు పుక్కిలించడం మర్చిపోవద్దు. లవంగం నూనె పంటినొప్పి ఉపశమనానికి వందల ఏండ్లుగా లవంగం నూనెను ఉపయోగిస్తున్నారు. ఇందులో కూడా ఎనల్జీసిక్, యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువే. లవంగం నూనెలో ఉండే యూజెనాల్ అనే మూలకం పంటినొప్పి నుంచి తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది. పత్తి ఉండను తీసుకుని దాన్ని కొన్నిచుక్కల లవంగం నూనెతో తడపాలి. తర్వాత నొప్పిగా ఉన్న దంతాలు, చిగుళ్ల దగ్గర మర్దన చేయాలి. రోజులో పలుమార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మంచుముక్కలు ఓ పల్చటి వస్త్రంలో మంచుముక్కలు తీసుకోవాలి. దీంతో నొప్పి ఉన్న దగ్గర్లో బుగ్గపై రుద్దుకోవాలి. ఇలాఓపది పదిహేను నిమిషాలపాటు చేస్తేనొప్పి ఉన్నచోట మొద్దుబారినట్టుగాఉంటుంది.పంటినొప్పిని తప్పించుకోవడానికి ఈ ప్రక్రియను కొన్నిగంటలకోసారి చేస్తూ ఉండాలి. పెప్పర్‌మింట్ టీ దీనిలో పుదీనా ఉంటుంది. దీనికి నోటిని చల్లగా చేస్తూ తిమ్మిరి కలగజేసే గుణాలు ఉంటాయి. పెప్పర్‌మింట్ టీని నోట్లోకి తీసుకోవడం ద్వారా పంటినొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. చల్లటి పెప్పర్‌మింట్ టీని నోట్లో ఓ ముప్పై సెకండ్లపాటు పుక్కిలించి ఉమ్మేయడం మంచిది. పెప్పర్‌మింట్ టీ బ్యాగ్‌ను నొప్పి ఉన్నచోట ఉంచినా ఇదే ఫలితం ఉంటుంది. ఇలా వీలైనన్ని సార్లు చేయాలి. వెల్లుల్లి వెల్లుల్లిలో యాంటీమైక్రోబియల్, యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిలో ఉండే అలిసిన్ చెడు బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఓ వెల్లుల్లి రేకును మెదుపుకోవాలి. దీన్ని నేరుగా చిగుళ్లు, పంటిపై ఉంచాలి. వెల్లుల్లి రేకును, పేస్టును చప్పరించినా మంచి ఫలితాలే ఉంటాయి.

## పంచామృతం అంటే ఏంటి..? ఎలా తయారు చేసుకోవాలి..

## ఆరోగ్యానికిది అమృతంతో సమానం..!



దేవుడికి పంచామృతాలతో అభిషేకం చేస్తారు. భారతీయ సంప్రదాయం ప్రకారం, పంచామృతం అనేది పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార లేదా బెల్లం మిశ్రమం. ఇవి ఐదు పవిత్ర పదార్థాలు హిందూ మతంలో ఆరాధన, భక్తిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పంచామృతం హోమం హవన్, పూజ సమయంలో అనేక మతపరమైన ఆచారాలలో ఉపయోగిస్తుంటారు. ఈ ఐదు పదార్థాలను ఉపయోగించడం ద్వారా, దేవునికి అంకితమైన పవిత్రమైన, స్వచ్ఛమైన నైవేద్యం సిద్ధమవుతుంది. ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పండ్ల నుంచి వచ్చే రసం గానీ, కొబ్బరి నీళ్లు గానీ కలిపితే పంచామృతం అవుతుంది. ఐదు పవిత్ర పదార్థాలతో తయారు చేసే ఈ పదార్థం.. దేవుడికి అభిషేకం చేయడానికి, పూజలో ఉపయోగిస్తారు. పంచామృతాన్ని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? పూజలో పంచామృతాన్ని ఎందుకు ఉపయోగిస్తారు..? ఇక్కడ తెలుసుకుందాం.. పంచామృతం ప్రయోజనాలు: 1. పాలు: పాలు స్వచ్ఛత, పోషణకు చిహ్నంగా పరిగణించబడతాయి. 2. పెరుగు: పెరుగు ఆరోగ్యం, శ్రేయస్సుకు చిహ్నంగా పరిగణించబడుతుంది. 3. నెయ్యి: నెయ్యి జ్ఞానం, కాంతికి చిహ్నంగా పరిగణించబడుతుంది. 4. తేనె: తేనె మాధుర్యం, జీవితానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. 5. గంగాజలం: గంగాజలం స్వచ్ఛతకు చిహ్నంగా పరిగణించబడుతుంది. పంచామృతం ఆచార ప్రయోజనాలు: పంచామృతం దేవతలను అభిషేకించడానికి ఉపయోగిస్తారు. దేవతలకు పంచామృతాలతో అభిషేకం చేయడం వల్ల దేవతలు త్వరగా ప్రసన్నమవుతారని, భక్తుల కోర్కెలు నెరవేరుతాయని విశ్వాసం. పూజలో కూడా పంచామృతాన్ని ఉపయోగిస్తారు. పంచామృతాలతో దేవుడిని పూజించడం ద్వారా పూజా ఫలాలు రెట్టింపు అవుతాయని విశ్వాసం. ఆధ్యాత్మిక ప్రయోజనాలు: పంచామృతం మనస్సును శాంతపరచడంలో, ఏకాగ్రతను పెంచడంలో సహాయకరంగా పరిగణించబడుతుంది. పంచామృతం ప్రతికూల శక్తిని వదిలించుకోవడానికి, సానుకూల శక్తిని ఆకర్షించడంలో సహాయపడుతుందని విశ్వసిస్తారు.

## పరగడుపున టమాటాలు తింటే ఇలా అవుతుందా..? ఖచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయం ఇది..!

ఇంట్లో కూరగాయలు, పప్పు రుచిని పెంచడానికి ఉపయోగించే టమాటాలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. టమాటాలను తరచుగా కూరలు, సలాడ్‌లు, సూప్‌లు, చట్నీలలో ఉపయోగిస్తారు. టమాటాలు చర్మ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పనిచేస్తాయి. టమాటాలను అందం కోసం కూడా చాలా హోం రెమెడీస్ లో ఉపయోగిస్తుంటారు. అంతే కాదు, టమాటాలను అనేక సౌందర్య ఉత్పత్తులలో కూడా ఉపయోగిస్తారు. టమాటాలో విటమిన్ సి, లైకోపీన్, విటమిన్ కె, పొటాషియం పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. టమాటా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది . టమోటాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. టమాటా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. 1- బాగా పండిన టమాటాలను ఉదయం పూట నీళ్లు తాగకుండా ఖాళీ కడుపుతో తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. 2- రికెట్స్‌తో బాధపడుతున్న పిల్లలకు రోజూ ఒక గ్లాసు టమాటా రసం ఇవ్వాలి. దీంతో వారికి ఎంతో మేలు జరుగుతుంది. 3- టమాటా తినడం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతుంది. 4- బరువు తగ్గడానికి, మీరు టమాటాలు తినండి. మీరు టమాటాను సలాడ్‌లో కూడా చేర్చుకుని తినవచ్చు. లేదా 1-2 గ్లాసుల టమాటా రసం చేసుకుని కూడా తాగొచ్చు. 5- ఆర్థరైటిస్‌తో బాధపడేవారు టమాటా తినాలి. టమాటా జ్యూస్‌లో సెలెరీని కలిపి తాగడం సహాయపడుతుంది. 6- గర్భిణీలకు కూడా టమాటా మేలు చేస్తుంది. దీని కారణంగా శరీరానికి విటమిన్ సి లభిస్తుంది. గర్భధారణ సమయంలో శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 7- కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే ఖాళీ కడుపుతో టమాటా ఎండుమిర్చి కలిపి తింటే మంచిది. 8- రోజూ పచ్చి టమాటాలు తింటే ముఖం మెరుస్తుంది. 9- టమాటా తినడమే కాకుండా ముఖానికి రాసుకుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది. ఇందుకోసం టమాటా గుజ్జును ముఖానికి రాసుకుంటే మెరుపు వస్తుంది. 10- టమాటా తినడం మధుమేహంలో ప్రయోజనకరంగా ఉంటుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది.

# వ్యాపారం

# బ్లూ ఆధార్ కార్డ్‌లో బయోమెట్రిక్

## వివరాల అప్‌డేట్ కోసం ఎంత చెల్లించాలి?




ఆధార్ సంఖ్య వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు, ఎన్నో అవసరాలకు ఉపయోగపడుతుంది. చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధార్ ప్రధాన వనరుగా పరిగణిస్తారు. దీంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఆధార్‌ను తప్పనిసరి. బోర్డింగ్ స్కూల్ నుండి ఆసుపత్రి వరకు, ప్రతిచోటా ఆధార్‌ను ప్రాథమికంగా ఉపయోగపడుతుంది. పెద్దలకే కాకుండా పిల్లలకు కూడా ఆధార్ కార్డు అందుబాటులో ఉంది. దీనిని బ్లూ ఆధార్ కార్డ్ అంటారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డ్ తీసుకువచ్చింది కేంద్రం. దీనిని 2018లో ప్రారంభించింది. దీని ప్రకారం, ఈ బ్లూ ఆధార్ కార్డ్ 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు జారీ చేస్తారు. బాల్యంలో ఆధార్ కార్డు జారీ చేసినందున తల్లిదండ్రులు తమ పిల్లల బ్లూ ఆధార్ కార్డును రెండుసార్లు పునరుద్ధరించాలి. ఈ సందర్భంలో బ్లూ ఆధార్ కార్డ్‌లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయడానికి ఎంత చెల్లించాలి? ఎలా అప్‌డేట్ చేయాలో వివరంగా చూద్దాం. బ్లూ ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్: 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డులు జారీ చేసిన తర్వాత వారు పెద్దయ్యాక వేలిముద్ర, ఐరిస్‌తో సహా వారి బయోమెట్రిక్ ఆధారాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కారణంగా, పిల్లలు పెద్దలు కాగానే వారి బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయడం తప్పనిసరి. దీని ప్రకారం, తల్లిదండ్రులు తమ పిల్లలకు 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు నిండినప్పుడు బ్లూ ఆధార్ కార్డును రెండుసార్లు పునరుద్ధరించాలి. దీని ప్రకారం, తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులను సేవా కేంద్రంలో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. 5, 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లల బ్లూ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయకపోతే, రూ.100 రుసుము వసూలు చేస్తారు. బ్లూ ఆధార్ కార్డ్ కోసం ఎలా దరఖాస్తు చేయాలి? తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి ఎలాంటి ప్రధాన పత్రాలు అవసరం లేదు. మీరు పిల్లల జనన ధృవీకరణ పత్రం లేదా ఆసుపత్రిలో తల్లిదండ్రులు ఉపయోగించే డిశ్చార్జ్ స్లిప్‌తో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పిల్లలను పాఠశాలలో చేర్పిస్తే, ఆకార్డు కూడా ఉపయోగించవచ్చు. సంబంధిత పత్రాలతో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మై ఆధార్‌పై క్లిక్ చేసి, ఆపై అపాయింట్‌మెంట్ బుకింగ్‌పై క్లిక్ చేయండి. కొత్త ఆధార్‌ని ఎంచుకుని, మీ మొబైల్ నంబర్, క్యాప్చా నమోదు చేయండి. ఆపై పిల్లల వయస్సు, అవసరమైన వివరాలను నమోదు చేయండి. అలాగే సమీపంలోని ఆధార్ సేవా కేంద్రంలో అపాయింట్‌మెంట్ బుక్ చేయండి. మీ పిల్లల కోసం మీరు ఇంకా బ్లూ ఆధార్ కార్డ్‌ని తీసుకోనట్లయితే పైన పేర్కొన్న విధానాలను అనుసరించడం ద్వారా మీరు దరఖాస్తు చేసుకోవచ్చని గమనించడం ముఖ్యం.

# మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అధిక వడ్డీ అందించే బ్యాంకులు ఇవే..!

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇప్పటికీ భారతీయ కస్టమర్‌లలో వారి డిపాజిట్‌ల సురక్షిత పెట్టుబడి కోసం ఉత్తమ ఎంపికగా పరిగణిస్తున్నారు. మీరు కూడా సమీప భవిష్యత్తులో మీ డిపాజిట్లను ఎఫ్‌డీలో పెట్టుబడి పెట్టడం ద్వారా బంపర్ లాభాలను సంపాదించాలని ఆలోచిస్తున్నట్లయితే, దేశంలోని పెద్ద ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులే కాకుండా, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా తమ కస్టమర్‌లకు ఎఫ్‌డీపై బంపర్ రిటర్న్‌లను అందిస్తాయి. ఎఫ్‌డీపై తమ కస్టమర్‌లకు 9.60 శాతం వరకు వడ్డీని అందిస్తున్న 10 స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల గురించి తెలుసుకుందాం. గరిష్టంగా 9.60% వడ్డీ సూర్యాదే స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 5 సంవత్సరాల ఎఫ్‌డీలపై 9.10% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9.60% వడ్డీని అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 1001 రోజుల ఎఫ్‌డీలపై 9% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9.50% వడ్డీని అందిస్తోంది. ఇది కాకుండా ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్‌లకు 1000 రోజుల ఎఫ్‌డీలపై 8.51% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్‌లకు 9.11% వడ్డీని అందిస్తోంది. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 888 రోజుల ఎఫ్‌డీలపై 8.50% వడ్డీ, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. మరోవైపు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ వినియోగదారులకు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల కంటే తక్కువ ఎఫ్‌డీలపై 8.50% వడ్డీని అందిస్తోంది. అయితే ఇది సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. ఇక్కడ గరిష్టంగా 9% వడ్డీ మరోవైపు, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 500 రోజుల ఎఫ్‌డీలపై 8.50% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 1000 రోజుల నుండి 1500 రోజుల ఎఫ్‌డీలపై 8.25% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.85% వడ్డీని అందిస్తోంది. ఇది కాకుండా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 560 రోజుల ఎఫ్‌డీలపై




8.25% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.85% వడ్డీని అందిస్తోంది. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 24 నెలల నుండి 36 నెలల ఎఫ్‌డీలపై 8.15% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.65% వడ్డీని అందిస్తోంది. అదే సమయంలో, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ వినియోగదారులకు 24 నెలల 1 రోజు నుండి 36 నెలల ఎఫ్‌డీలపై 7.75 శాతం వడ్డీని ఇస్తోంది. అలాగే తన సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.25 శాతం వడ్డీని ఇస్తోంది.

# ఎట్టకేలకు అమల్లోకి ఆ నిబంధన.. ఆ పని చేస్తే కొత్త కారు కొనుగోలుపై రూ.25 వేల డిస్కౌంట్



కొత్త కారు కొనుగోలు అనేది ప్రతి ఒక్కరి కల. అయితే ఇప్పటికే కారు ఉన్న వారు సూపర్ ఫీచర్స్‌తో మరో కారు కొనుగోలు చేయాలని భావిస్తూ ఉంటారు. అయితే కారు మోడల్ మరీ పాతదైతే కనీస ధర కూడా రాదు. ఈ నేపథ్యంలో సంవత్సరాల తరబడి చర్చల తర్వాత, కేంద్ర ప్రభుత్వం, ఆటోమొబైల్ పరిశ్రమ స్క్రాపింగ్ సర్టిఫికేట్‌తో కొత్త కారును కొనుగోలు చేసే వినియోగదారులకు తగ్గింపులను అందించడానికి నిబంధనలు అమల్లోకి వచ్చాయి. పండుగ సీజన్‌కు ముందు కారు కొనాలనుకునే వినియోగదారులకు ఇది పెద్ద ఉపశమనం కలిగించే వార్త అని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పాత కారుపై ఎంత తగ్గింపు వస్తుంది? నిబంధనలు ఏంటి? అనే అంశాల గురించి వివరాలను తెలుసుకుందాం. స్క్రాపేజ్ పథకం ఫ్లీట్ ఆధునికీకరణ పథకంలో భాగంగా కస్టమర్‌లు వారి పాత వాహనాలకు స్క్రాపేజ్ సర్టిఫికేట్‌ను సమర్పించినప్పుడు కొత్త వాహన కొనుగోళ్లపై తగ్గింపులను అందించాలి. ముఖ్యంగా పాత, తక్కువ సామర్థ్యం ఉన్న వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. మారుతీ సుజుకి, టాటా మోటార్స్, హ్యుందాయ్, కియా, టొయోటా, ఇతర ప్యాసింజర్ వాహన తయారీదారులు స్క్రాప్ చేసిన వాహనాలపై కొత్త కార్ కొనుగోళ్లపై 1.5 శాతం తగ్గింపు లేదా రూ. 20,000 ఏది తక్కువైతే అది అందించాలి. మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఒక అడుగు ముందుకు వేసి ప్రస్తుతం ఉన్న ఆఫర్‌లకు మించి రూ. 25,000 ఫ్లాట్ తగ్గింపును అందిస్తోంది. టాటా మోటార్స్, వోల్వో ఐషర్ కమర్షియల్ వెహికల్స్, అశోక్ లేలాండ్, మహీంద్రా మహీంద్రా, ఫోర్స్ మోటార్స్, ఇసుజు మోటార్స్, ఎస్‌ఎంఎల్ ఇసుజుతో సహా వాణిజ్య వాహన తయారీదారులు స్క్రాప్ చేసిన వాణిజ్య కార్గో వాహనాలకు ఎక్స్-షోరూమ్ ధరలో 3 శాతానికి సమానమైన డిస్కౌంట్లను అందించాలి. 3.5 టన్నులు. 3.5 టన్నుల లోపు వాహనాలకు 1.5 శాతం రాయితీ అందిస్తారు. అదనంగా భారీ, తేలికైన వాణిజ్య వాహనాలను స్క్రాప్ చేయడానికి డిపాజిట్‌కు సంబంధించిన ట్రేడెడ్ సర్టిఫికేట్‌ను ఉపయోగించే కొనుగోలుదారులకు వరుసగా 2.75శాతం, 1.25శాతం తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా స్వచ్ఛందంగా వాహనాలను స్క్రాపింగ్ చేయడం ఆచరణకు నోచుకోవడం లేదు. 2025 మార్చి నాటికి 90,000 పాత ప్రభుత్వ వాహనాలను స్క్రాప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం 60రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ సెంటర్లు, 75 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# క్యాప్సికం సాగుతో లక్షల్లో లాభం.. అద్భుతమైన బిజినెస్ ఐడియా

సాధారణంగా క్యాప్సికం ధర మార్కెట్‌లో ఇతర కూరగాయల కంటే మెరుగ్గా ఉంటుంది. ఈ పంట సాగు ద్వారా రైతులు భాగానే సంపాదిస్తున్నారు. సాధారణ కూరగాయల్లాగే దీన్ని కూడా అన్ని రకాల వాతావరణాల్లో పండించవచ్చు. సత్ఫలితాలు రావడంతో రైతులకు మంచి ఆదాయం వస్తుంది. క్యాప్సికమ్‌ను బెల్ పెప్పర్ అని కూడా అంటారు. క్యాప్సికమ్‌లో విటమిన్ సి, విటమిన్ ఎ కూడా లభిస్తాయి. అంతే కాకుండా ఐరన్, పొటాషియం, జింక్, క్యాల్షియం తదితర పోషకాలు కూడా మార్కెట్‌లో క్యాప్సికమ్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఇందులో రంగు క్యాప్సికమ్‌కు అత్యధిక డిమాండ్ ఉంది. భారతదేశంలో క్యాప్సికం దాదాపు 4780 హెక్టార్లలో సాగు అవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. దీని వార్షిక ఉత్పత్తి 42230 టన్నులు. భారతదేశంలో క్యాప్సికమ్ పండించే ప్రధాన రాష్ట్రాలు హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక మొదలైవి ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో క్యాప్సికమ్‌ను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు రైతులు. దీనికి అత్యధిక డిమాండ్ హోటళ్లలో ఉంది. ఇక్కడ దీనిని సలాడ్‌గా కూడా ఉపయోగిస్తారు. క్యాప్సికమ్ సాగు ఇతర మిరపకాయల మాదిరిగానే క్యాప్సికం సాగును ఏ సీజన్‌లోనైనా ప్రారంభించవచ్చు. ఇది కొద్దిగా వర్షం నుండి రక్షించుకోవచ్చు. రైతులు కుండీలలో లేదా పొలంలో సాగు చేసుకోవచ్చు. మీరు కుండీలలో క్యాప్సికమ్ సాగు చేయాలనుకుంటే ఒక కుండలో 10 కిలోల మట్టిని నింపండి. కుండలో సుమారు మూడింట ఒక వంతు కంపోస్ట్ నింపండి. దీని తరువాత కుండలో క్యాప్సికమ్ మొక్కను నాటండి. ఈ టెక్నిక్‌తో క్యాప్సికమ్‌ను చాలా సులువుగా నాటడంతోపాటు భారీ ఆదాయాన్ని పొందవచ్చు. క్యాప్సికమ్ సాగు కోసం నేల విలువ 6 ఉండాలి. క్యాప్సికమ్ మొక్క 40 డిగ్రీలవరకుఉష్ణోగ్రతనుతట్టుకోగలదు.నాటిన75రోజులతర్వాతమొక్కదిగుబడి ప్రారంభమవుతుంది. ఒక హెక్టారులో దాదాపు 300 క్వింటాళ్ల క్యాప్సికం ఉత్పత్తి అవుతుంది. క్యాప్సికమ్ నుండి సంపాదన ప్రస్తుతం మార్కెట్‌లోకి రంగుల క్యాప్సికం కూడా వస్తోంది. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, తెలుపు క్యాప్సికమ్‌కు డిమాండ్ పెరిగింది. ఒక మొక్క మంచి 10 నుండి 15 పండ్లను ఉత్పత్తి చేస్తుంది. ఎకరానికి 200 నుంచి 250 క్వింటాళ్ల క్యాప్సికం ఉత్పత్తి అవుతుంది. దీని ద్వారా మీరుసులభంగాలక్షలరూపాయలు సంపాదించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే మీరు పండించే సమయంలో మార్కెట్ రేటు ఎలా ఉంటుందనే దానిపై ఆధారపడి మీకు లాభం వస్తుంది.



# పదేళ్ల 'స్విగ్గీ' మనోళ్లదేనని తెలుసా..? తొలిరోజు ఎన్ని ఆర్డర్స్ వచ్చాయంటే.. ఆసక్తికర విషయాలు





అరచేతిలో ప్రపంచం.. ఇంట్లో కూర్చునే అన్నింటిని ఆపరేట్ చేయొచ్చు.. వంట చేయకుండానే నచ్చిన రెస్టారంట్ల నుంచి ఇష్టమైన ఆహారాన్ని తెప్పించుకుని ఆస్వాదించవచ్చు.. ఇలా ప్రస్తుతకాలంలో చాలా మంది బయట దొరికే రుచికరమైన ఫుడ్ ను ఎంజాయ్ చేస్తున్నారు.. బిజీలైఫ్, పని ఒత్తిడి, సమయం లేకపోవడం వల్ల చాలా మంది వంట చేయకుండా ఫుడ్ డెలివరీ యాప్స్ స్విగ్గీ, జొమాటో లపై ఆధారపడుతున్నాయి.. ఈ యాప్స్ కూడా అదేవిధంగా ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందిస్తున్నాయి. అందరికీ చేరువ అవుతూ.. ఎండనకా.. వాననకా.. పగలు రాత్రి అనే తేడా లేకుండా రుచికరమైన ఫుడ్ ను ఎప్పటికప్పుడు అందిస్తున్నాయి. అయితే.. ఫుడ్ డెలివరీ ప్రయాణంలో.. స్విగ్గీ సంస్థ పదేళ్లు పూర్తి చేసుకుంది. దశాబ్దం నాటి తీపి గుర్తులను పంచుకుంటూ ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీహర్ష మాజేటి సోషల్ మీడియాలో ఒక పోస్టు షేర్ చేశారు. ఈ సందర్భంగా తమ సంస్థ ఫస్ట్ డే ఆర్డర్ల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2014లో ఆగస్టు 6న తాము స్విగ్గీని ప్రారంభించామని .. ఫుడ్ ఆర్డర్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసినట్లు తెలిపారు. కానీ, మొదటిరోజు తమకు ఒక్క ఆర్డరూ కూడా రాలేదన్నారు. మరుసటి రోజు తొలి ఆర్డర్ అందుకున్నట్లు తెలిపారు. అదే తమ జర్నీలో అసలైన ప్రారంభానికి గుర్తు అని.. తమ తొలి భాగస్వాముల్లో ఒకటైన ట్రఫుల్స్ రెస్టారంట్ నుంచి ఆహారం కోసం తమకు రెండు ఆర్డర్లు వచ్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి వారితో తమ భాగస్వామ్యం బలపడిందన్నారు. ఒక దశలో ఒక్క రోజులో 7261 ఆర్డర్లు కూడా అందుకున్నట్లు శ్రీహర్ష వెల్లడించారు. శ్రీహర్ష పోస్ట్.. ఈ సందర్భంగా స్విగ్గీ సంస్థ ఎదుగుదల గురించి కూడా వెల్లడించారు. ఫుడ్ డెలివరీ కాన్సెప్ట్ అప్పుడప్పుడే అందరికీ చేరువవుతోన్న తరుణంలో తమపై విశ్వాసం ఉంచిన రెస్టారంట్లకు శ్రీహర్ష కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం 3లక్షల రెస్టారంట్లతో కలిసి పనిచేస్తున్నామని.. ఇది తమకెంతో గర్వకారణమని తెలిపారు. ఆ మద్దతే ప్రతి ఇంట్లో తమ పేరు వినిపించేందుకు కారణమైందని పేర్కొన్నారు. కాగా.. కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా 2014లో స్విగ్గీ ప్రారంభమైంది. శ్రీహర్ష మాజేటి, నందన్ రెడ్డి, రాహుల్ భాగస్వామ్యంలో స్విగ్గీ సంస్థను ప్రారంభించారు. దాదాపు 600 నగరాలకు దీని కార్యకలాపాలు విస్తరించాయి. అంతేకాకుండా నిత్యావసరాలను వేగవంతంగా సరఫరా చేసే సేవల విభాగం ఇన్‌స్టామార్ట్ లో కూడా స్విగ్గీ భాగస్వామ్యంగా ఉంది.

# ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడి వరద.. ఏయే బ్యాంకులు ఎంత వడ్డీ ఇస్తున్నాయంటే..?



భారతదేశంలో పెట్టుబడిపై స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు మొదటి ఎంపికగా ఉంటున్నాయి. తక్కువ-రిస్క్ ఆప్షన్లను ఇష్టపడే వారికి ఫిక్స్ డిపాజిట్లు ప్రముఖ పెట్టుబడి ఎంపికగా మారాయి. అయితే భారతదేశంలో ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు ఉండడంతో ఏయే బ్యాంకులు ఎంత వడ్డీ అందిస్తున్నాయో? తెలుసుకోవడం కష్టంగా ఉంది. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బ్యాంకులు ఎఫ్‌డీలను ప్రోత్సహించాలాని కోరిన విషయం విధితమే ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల్లో పెట్టుబడితో ఏయే బ్యాంకులు అధిక వడ్డీను ఆఫర్ చేస్తున్నాయో? ఓసారి తెలుసుకుందాం. ఒక సంవత్సరం కాలవ్యవధి ఒక సంవత్సరం ఎఫ్‌డీ కోసం ఇండస్ ఇండ్ బ్యాంక్ అత్యధిక వడ్డీ రేటును 7.75 శాతం అందిస్తుంది. అంటే మీ రూ. 10,000 పెట్టుబడి రూ.10,798కి పెరుగుతుంది. ఆర్‌బీఎల్ బ్యాంక్ 7.5 శాతం రేటుతో మీ డబ్బును రూ. 10,771కి పెంచుతోంది. బంధన్ బ్యాంక్, యస్ బ్యాంక్ రెండూ 7.25 శాతం రేటును అందిస్తాయి. ఫలితంగా రూ. 10,745 మెచ్యూరిటీ సొమ్మును పొందవచ్చు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 7.1 శాతం రేటును అందిస్తాయి. అంటే దాదాపు మొత్తం రూ. 10,729 పొందవచ్చు. రెండు సంవత్సరాల కాలవ్యవధి మీరు రెండు సంవత్సరాల ఎఫ్‌డీను ఎంచుకుంటే ఆర్‌బీఎల్ బ్యాంక్ 8 శాతం వడ్డీ రేటుతో రూ.10,000 డిపాజిట్‌పై రూ.11,717 మెచ్యూరిటీ సొమ్ముగా అందిస్తుంది. ఇండస్ ఇండ్ బ్యాంక్ 7.75 శాతం ఆఫర్ చేయడంతో రూ. 11,659, డీసీబీ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, రెండూ 7.5 శాతం ఆఫర్ చేసి మీ పెట్టుబడిని రూ. 11,602కి పెంచుతాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 7.25 శాతం ఆఫర్ చేయడం వల్ల మెచ్యూరిటీ మొత్తం రూ.11,545కి చేరుకుంది. మూడు సంవత్సరాల కాలవ్యవధి మూడు సంవత్సరాల ఎఫ్‌డీలపై డీసీబీ బ్యాంక్ అత్యధికంగా 7.55 శాతం రేటును అందిస్తుంది. అంటే రూ. 10,000 పెట్టుబడి మెచ్యూరిటీతో రూ. 12,516 అవుతుంది. ఆర్‌బీఎల్ బ్యాంక్ 7.5 శాతం అందించడం వల్ల ఇది మీ పెట్టుబడి రూ.12,497కు పెరుగుతుంది. యస్ బ్యాంక్, ఐడీఎఫ్ ఫస్ట్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఒక్కొక్కటి 7.25 శాతం ఆఫర్ చేస్తున్నాయి. ఐదు సంవత్సరాల కాలవ్యవధి ఐదు సంవత్సరాల ఎఫ్‌డీ విషయానికి వస్తే డీసీబీ బ్యాంక్ 7.4 శాతం అందిస్తుంది. అందువల్ల రూ. 10,000 పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సొమ్ము రూ. 14,428కి పెరుగుతుంది. ధనలక్ష్మి బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యస్ బ్యాంక్ ఒక్కొక్కటి 7.25 శాతం ఆఫర్ చేస్తున్నాయి. అందవుల్ల మీ పెట్టుబడి రూ.14,323కి పెరుగుతుంది.





# డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...

## నయన దంపతులపై దావా

లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.



## నా కెరీర్‌లో ఎక్కువ కష్టపడింది వర్షం సినిమాకే : త్రిష

తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకోచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గోన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకోచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.

# హాయ్.. నేను రానా దగ్గుబాటిలో సందడి చేసిన శ్రీలీల, జొన్నల గడ్డ

టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గు బాటి కాంపౌండ్ నుంచి వస్తోన్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. హాయ్.. నేను రానా దగ్గుబాటి..



అవును ఇది ఒక షో. కానీ మీరంతా ఈ షో దేని గురించి ఆశ్చర్యపోతున్నారు. నాకింకా ఏం తెలియదు.. అంటూ రానా షేర్ చేసిన ఇంట్రో వీడియో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సెకండ్ ఎపిసోడ్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. ఈ ఎపిసోడ్‌లో సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల సందడి చేశారు. డీజే టిల్లు స్టైల్‌లో సిద్దు, శ్రీలీల మధ్య వచ్చే ప్రోమో ఫన్‌గా సాగుతూ క్యూరియాసిటీ పెంచుతోంది. సరదా చిట్‌చాట్, ఆటపాటలతో ఎపిసోడ్ ఉండబోతున్నట్టు ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది. ఈ ప్రోమోపై ఓ లుక్కేయండి మరీ. ఫుల్ ఎపిసోడ్ శనివారం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఫస్ట్ ఎపిసోడ్‌లో నాని, తేజ సజ్జా, ప్రియాంకా అరుళ్ మోహన్ గెస్టులుగా హాజరయ్యారు. టాక్ షో నెక్ట్స్ ఎపిసోడ్స్‌లో నాగచైతన్య, ఎస్ఎస్ రాజమౌళి, దుల్కర్ సల్మాన్, రాంగోపాల్ వర్మ, మీనాక్షి చౌదరి, రిషబ్ శెట్టి లాంటి స్టార్ సెలబ్రిటీలతో సందడిగా సాగనుంది.



## కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.





## చిరుత వచ్చిందంటూ ప్రియాంకజైన్ ప్రాంక్

బుల్లితెర నటి ప్రియాంక జైన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'జానకి కలగనలేదు..', 'మౌన రాగం' వంటి సీరియల్స్‌తో బాగా ఫేమస్ అయ్యింది. తన అందం, అభినయంతో తెలుగింటి బుల్లితెర ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఇదే క్రమంలో బిగ్ బాస్ తెలుగు సీజన్-7 లో అడుగు పెట్టింది. తన ఆట, మాట తీరుతో మెప్పించి ఏకంగా టాప్-5లో నిలిచింది. ప్రియాంక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. తన ప్రియుడు, బుల్లితెర నటుడు శివకుమార్‌తో కలిసి తరచూ ప్రాంక్ వీడియోలు చేస్తూ సందడి చేస్తుంటుంది. ఈ బుల్లితెర నటి తాజాగా ఓ వివాదంలో చిక్కుకుంది. ప్రియాంక జైన్.. తన ప్రియుడు శివకుమార్‌తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే, అక్కడ కూడా ఓ ప్రాంక్ వీడియో చేసి నెట్టింట విమర్శలపాలవుతున్నారు ఈ లవ్‌బర్డ్స్. తిరుమల మెట్ల మార్గంలో చిరుత సంచరించే ఏడో మైలు రాయి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద వీరిద్దరూ కలిసి రీల్స్ చేశారు. చిరుత వచ్చిందంటూ ఫేక్ ఆడియో పెట్టి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ వీడియోని తిరుమల దారిలో చిరుత ఎటాక్..? అనే క్యాప్షన్‌తో యూట్యూబ్‌లో వీడియో వదిలారు. చివరికి చిరుత లేదు.. అదంతా ప్రాంక్ అని నెటిజన్లను ఫూల్స్‌ని చేసేశారు. ప్రస్తుతం ఈ ప్రాంక్ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు, శ్రీవారి భక్తులు ప్రియాంక జైన్ జంటపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పవిత్రమైన నడకదారి మార్గంలో అలాంటి వీడియోలు చేయడం ఏంటి..? అంటూ ప్రశ్నిస్తున్నారు. కేవలం వ్యూస్ కోసం, తిరుమల పవిత్రతను దెబ్బ తీస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## అక్కినేని చిన్నకోడలు బ్యాక్ గ్రౌండ్ మీకు తెలుసా..?

యువ హీరో అక్కినేని అఖిల్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఆయన నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో జరిగింది. ఈ విషయాన్ని అఖిల్ తండ్రి, అగ్ర నటుడు నాగార్జున మంగళవారం తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. అయితే, ప్రస్తుతం అక్కినేని ఇంటికి కాబోయే కోడలు జైనబ్ గురించి తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆమె ఎవరు..? బ్యాగ్రౌండ్ ఏంటి..? అంటూ నెటిజన్లు, అక్కినేని అభిమానునలు తెగ సెర్చ్ చేసేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం.. సోషల్ మీడియా కథనాలు, టాలీవుడ్ సర్కిల్ నుంచి అందిన సమాచారం ప్రకారం.. 27 ఏళ్ల జైనబ్‌కు చాలా పెద్ద బ్యాగ్రౌండే ఉన్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో పుట్టిన జైనబ్ రవ్జీ ముంబైలో స్థిరపడినట్లు సమాచారం. ఆమెకు చిత్రకారిణి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మంచి పేరుంది. మన దేశంలోనే కాకుండా దుబాయ్, లండన్‌లోనూ ప్రదర్శనలిచ్చినట్లు తెలిసింది. అంతేకాదు.. ఎంఎఫ్ హుస్సేన్ దర్శకత్వంలో 'మీనాక్షి: ఎ టేల్ ఆఫ్ త్రీ సిటీస్' సినిమాలో కూడా జైనబ్ రవ్జీ యాక్ట్ చేశారు. ఆ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు, కునాల్ కపూర్ నటించారు. పెయింటర్‌గా మంచి పేరున్నా.. జైనబ్ రవ్జీ చాలా లో-ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తుంటారు. ఇక ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ రియల్ ఎస్టేట్ టైకూన్. ఈ రంగంలో ఆయనకు 30 ఏళ్ల అనుభవం ఉంది. అంతేకాదు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్య సలహాదారునిగా పనిచేశారు. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా సేవలు అందించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఇప్పుడు వైరల్‌గా మారింది.

## ఎలాంటి భర్త కావాలంటే..

అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీకపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న 'దేవర'లో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన జాన్వీ ఫస్ట్ లుక్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతేకాదు.. హీరో రామ్‌చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాల్లో కూడా హీరోయిన్‌గా ఎంపికయిందీ అభినవ అతిలోక సుందరి. ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. ఈ సినిమా ప్రమోషన్లలో కాబోయే భర్త ఎలా ఉండాలనే ప్రశ్న ఎదురైంది జాన్వీకి. దానికి ఈ ముద్దుగుమ్మ ఏం చెప్పిందో తెలుసా..? నా కలలను కూడా తన కలలుగా భావించేవాడు భర్తగా కావాలంటూ మనసులో మాటను బయటపెట్టింది జాన్వీ. 'నాకు ఎప్పుడూ అండగా ఉండాలి. నేను సంతోషంగా ఉండేలా చూసుకోవాలి. నవ్విస్తూ ఉండాలి. నేను ఏడుస్తుంటే పక్కనే ఉండి ధైర్యం చెప్పాలి' అని కాబోయే వాడి గురించి చెప్పుకొచ్చిందీ భామ. తన స్నేహితుడు శిఖర్ పహాడియాతో ఈ బ్యూటీ డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తిరుమల శ్రీవారిని జంటగా పలుమార్లు దర్శించుకున్నారు. అంతేకాదు, తిరుమలలోనే పెండ్లి చేసుకుంటామని జాన్వీ ఇప్పటికే వెల్లడించింది కూడా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com